Volume IV - Issue XII
December 2021

UESI
తెలంగాణ

# విద్యార్థి వెలుగు



## క్రీస్తు పుట్టుక వలన ఆశీర్వదించబడ్డాను

# భయపడకుము

## – భయానికి విరుగుడు క్రిస్మస్

ప్రస్తుత సమాజం భయంతో నిండి ఉంది. ఒమిక్రాన్ గూర్చిన వార్తలు రోజు రోజుకూ ప్రాధాన్యత సంతరించుకుంటున్నాయి. మరణ భయం సమాజంలో ఉంది.

అయితే క్రిస్మస్ సందేశంలో మొట్టమొదటి మాట భయపడవద్దని దేవుని దూత అక్కడున్న కాపరులకు చెప్పారు. అప్పటి సందర్భంలోని 'భయం' వేరు ఇప్పుడు సమాజం ఎదుర్కొంటున్న 'భయం' వేరు. సందర్భం ఏదైనా వివిధ రకాల భయాలు మానవ జీవితాన్ని వెంటాడుతూనే ఉన్నాయనేది వాస్తం. అయితే సమస్త భయాల నుండి విడుదల చేయడానికి ప్రభువైన క్రీస్తు ఈ లోకానికి వచ్చారు. క్రిస్మస్ సందేశం మన జీవితంలో భయాన్ని ప్రారద్రోలి నూతన ధైర్యాన్ని నింపుతుంది.



"అయితే ఆ దూత – భయపడకుడి; ఇదిగో ప్రజలందరికి కలుగబోవు మహా సంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను. దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు. ఈయన ప్రభువైన క్రీస్తు (లూకా 2:10–11).

యేసు క్రీస్తు ప్రభువు మనలను మరణ భయం నుండి తప్పించుటకు ఈ లోకానికి వచ్చారు. సమస్త భయాలకు కారణం మన పాప స్వభావం. మనందరమూ పాపం చేసి దేవుని ఉగ్రతకు, మరణానికి అర్హులమయ్యాం (రోమా 3:23, 6:23). మనలను పాప, శాప మరణకరమైన దుస్థితి నుండి రక్షించుటకు ఈ లోకమునకు ప్రభువైన క్రీస్తు వచ్చారు (లూకా 19:10).

మన పాపములను మనం ఒప్పుకొని ఆయనను క్షమాపణ వేడితే రక్షింపబడతాం (రోమా 10:9). ఆయనను నమ్ముకొని మనం మరణించినా ఆ మరణం విషాదాంతం కాదు గానీ దేవుని సన్నిధిలో సంతోష గానాలతో ప్రవేశించుటకు రక్షకుని సహవాసంలో ఉండుటకు ప్రారంభమవుతుంది.

గనుక ఈ రోజు ప్రభువు మనతోనూ, సమాజంతోను చెప్పే క్రిస్మస్ సందేశం "భయపడకుము" (ప్రకటన 1:17,18). దేవుడు మిమ్ములను దీవించును గాక!

**రాజేష్ దాసరి,**
స్టేట్ సెక్రెటరీ,
యు. ఇ. యస్. ఐ–టి. యస్,
హైదరాబాద్

# విద్యార్థి వెలుగు

UESI తెలంగాణ

Volume IV - Issue XII, December 2021
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక

| | |
|---|---|
| Poured out His goodness | 4 |
| యేసు జననం ఆత్మకు ఆశీర్వాదం | 6 |
| Sola Gratia | 8 |
| నాలా ఉండకండ్రి! | 12 |
| Excellence in studies | 14 |
| అనుకూల సమయం | 22 |
| సత్యాన్వేషణలో ఒక సనాతన భారతీయ గురువు | 26 |
| క్రిస్మస్ సంతోషం | 29 |

## EDITORIAL BOARD

Editor and Publisher:

Mr. Dasari Rajesh, Hyderabad

Managing Editor:

Mr. K. John Bhushanam, Hyderabad

Litt. Dept. Secretary: Mr. T. Nani Babu, Hyderabad

**Members:**

Mrs. P. Ruth Vinay, Rangareddy

Mr. S. Simon, Hyderabad

Mrs. P. Raja Kumari, Hyderabad

## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 9491595765

**Note:** This account is only for VV & Literature purchases

### Themes for

**Jan'21 - My biggest Challenge (Practice what we talk/preach, decisions we take)**

**Feb'21 - Witness**

**Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com**

## పాఠకుల స్పందన....

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన....** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు




## నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

**హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)**

విద్యార్థులకు - రూ. 150/-

గ్రాడ్యుయేట్లకు - రూ. 300/-

**హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)**

విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు - రూ. 2000/-

**సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)**

ఓవర్సీస్‌కు మాత్రమే - రూ. 2000/-



Give thanks to the Lord for He is good.
- 1 Chr 16:34.

# Poured out His Goodness

- Appa Rao

We can observe His goodness in His character and His actions. Jesus is God's goodness in the flesh. Jesus said, "no one is good but one, i.e God" (Mk.10:18). Because of God's goodness, we are existing and living. God is good all the time. He has been protecting us, providing for us and sustaining us on this Earth. We are faithless, and He remains faithful…" (2 Ti .2:13).

God showed His goodness in revelation, in redemption and divine presence in the hearts of the people.

**Revelation**

Man is sinful, created and finite being. With his limited knowledge he cannot understand God or divine things. So, God revealed himself in various ways. If man wants to know his life's purpose, he needs God's revelation. The knowledge of God leads to knowledge of self. "In the beginning was the Word, and the Word was with God, and the Word was God. And the Word became flesh and dwelt among us…." John.1:1,14. Jesus is the image of the invisible God (Col.1:15).

**Redemption**

Man needs not only God's revelation but also redemption from his sins. Main reason for all the problems of man is sin. It causes emptiness, loneliness and lostness; finally, eternal punishment. Therefore, to redeem the amnkind from bondage of sin, He gave

His son "For God so loved the world, that He gave his only son, that whoever believes in him should not perish but have eternal life" (John 3:16).

But God showed His love for us in that while we are still sinners, Christ died for us (Rom 5:8). God demonstrated His goodness to rescue us from sin and to pour out His blessings on us. For the wages of sin is death, but the gift of God is eternal life in Christ Jesus our Lord (Rom 6:23).

## Divine presence

Emmanuel, "God with us." Indwelling of the Holy Spirit in our hearts is one of the greatest goodness of God. "Do you not know that your body is a temple of the Holy Spirit within you" (1 Cor 6:19). So we should not grieve the Holy Spirit of God, in whom we were sealed for the day of redemption (Eph 4:30).

## Conclusion

"All the promises of God find their yes in Christ" (2 Cor 1:20). All the good and perfect gifts of God come to us through our relation with Christ. May God help us to experience His goodness through Jesus Christ, the perfect revelation of God, quite essential redemption of man and his eternal presence in human hearts.

**A. Appa Rao**, Staff, Rangareddy

\+ + + + + + + +

## యస్టిసి పబ్లికేషన్స్ వారి ఆధ్యాత్మిక ప్రచురణలు

చిన్నారి బాలబాలికల హృదయాల్లో దేవుని ప్రేమను, సువార్త సందేశాన్ని విత్తుటకు చేసిన ఓ చిన్న ప్రయత్నమే "క్రేయాన్ బైబిల్ క్యాలెండర్". ప్రతి దినం ఒక బైబిల్ వచనం, ఔట్ లైన్ పిక్చర్, చిన్న సువార్త సందేశం ఉంటుంది. చక్కగా రంగులు వేసి వారి క్యాలెండర్ వారే సిద్ధం చేసికొనే విధంగా రూపొందించబడింది. ఇంగ్లీష్, తెలుగులో లభించును. అలాగే వివిధ అంశములపై రచించిన పుస్తకములు మా వద్ద లభించును. మీ ఇజియఫ్, స్థానిక సంఘాల కోసం ఎన్ని కాపీలు కావాలో తెలుపగలరు.




వెల: రూ.30/- వెల: రూ.25/- వెల: రూ.250/- వెల: రూ.40/- వెల: రూ.40/- వెల: రూ.50/-




వెల: రూ.20/- వెల: రూ.25/- వెల: రూ.40/- వెల: రూ.85/- వెల: రూ.80/- వెల: రూ.85/-

వివరముల కొరకు : బి. జోసెఫ్, యస్టిసి పబ్లికేషన్స్, నెల్లూరు. ఫోన్ - 9849237230



# యేసు జననం ఆత్మకు ఆశీర్వాదం

–డి.ఆర్.కె. మహేష్

**జూన్ 1997, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్...**

ఒరే మహేష్ ఎంత సేపు పడుకుంటావ్, పూజకు సమయమవుతుంది, త్వరగా రా మీ నాన్న ఎదురుచూస్తున్నాడు అనే పెద్ద శబ్దంతో అమ్మ పిలుపు.

అక్కడికి వెళ్ళడానికి మనసు రావడం లేదు కారణం ప్రతిరోజు ఆ పనిచేస్తున్నప్పటికీ నా హృదయంలో నెమ్మది లేదు, సంతోషం లేదు. నా హృదయంలో ఉన్న అలజడికి కారణం తెలియదు... ఎవరు చెప్పరు?

**ఆగష్టు 15,1999, జీవగ్రం... తిరుపతి... ఆంధ్రప్రదేశ్...**

మనిషి హృదయంలో అలజడికి కారణం మానవుడు చేసిన పాపమేనని ఆ మీటింగ్‌లో నాకు ఎదురుగా నిలబడి ఒక వ్యక్తి ప్రసంగిస్తుంటే నాలో ఉన్న ఎన్నో ప్రశ్నలకు సమాధానం నాకు తెలియ చేయబడుతుంటే... ఆ రోజు దేవుడే నా వ్యక్తిగత రహస్య పాపాలన్నిటిని తెలియచేసి, దేవుడే నాతో మాట్లాడినట్లుగా భావించి, యేసు ప్రభువే నిజమైన దేవుడు అని విశ్వసించి, మారుమనస్సు పొందాను.

**నవంబర్ 22, 2021 హైదరాబాద్... తెలంగాణ...**

గత 22 సంవత్సరాల నుంచి క్రీస్తు శిష్యునిగా, నాయకునిగా, దేవుని విలువలు కలిగియుండటానికి కారణం ఆ జీవం కలిగిన క్రీస్తు ఈ భూమి మీద జన్మించి, ఎంతో మందిని ప్రభావితం చేయడమే కాదు అందులో నన్ను కూడా ప్రభావితం చేయడమే.

యేసు జననం సర్వమానవాళికి శుభవర్తమానం. ఎందుకంటే తండ్రియైన దేవుడు మానవాళిని ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసుని బహుమతిగా ఇచ్చాడు. తన సర్వస్వాన్ని, అనగా తన్ను తాను ఇచ్చుకొన్నాడు. ఆయన ఏమీ వెనక్కి తీసుకోకుండా తన సర్వస్వం ఇచ్చాడు. దీనికి గల కారణం పాపం, మరణం మరియు శాశ్వతమైన నరకం నుండి దోషులు, భ్రష్టులైన వారిని విముక్తి చేసి నీతి, నిత్యజీవం అనుగ్రహించడానికి.

"గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయము కొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనమునొద్దకు చేరుదము" హెబ్రీ 4:16.

యేసుక్రీస్తు పుట్టుక ముఖ్య ఉద్దేశం 'కృప ద్వారా మాత్రమే రక్షించడం'. "దేవుని ఆగ్రహానికి మరియు పాపపు బానిసత్వానికి గురియైన మానవుణ్ణి విడుదల చేసింది దేవుని కృపయే. సర్వశక్తిమంతుడు, కరుణామయుడైన ప్రధాన కాపరి మనకు ఉన్నందున, మనం ధైర్యంగా ఆయన సింహాసనం దగ్గరకు రాగలం. యేసు పుట్టుక ద్వారా రెండు ప్రాముఖ్యమైన విషయాలు నేర్చుకోవచ్చు.

### గొప్ప ప్రధాన యాజకుడు

మనం యేసు గురించి ఆలోచించినప్పుడు పరిగణించవలసిన మరొక శీర్షికను హెబ్రీ పత్రిక రచయిత అందించాడు. యేసును గొప్ప ప్రధాన యాజకునిగా చూపించాడు. యేసు "ఆకాశ మండలము గుండా వెళ్ళిన గొప్ప ప్రధాన యాజకుని" గా వర్ణించబడ్డాడు (4:14). ఆయన "ప్రతి విషయంలోనూ మనలాగే పరీక్షించబడిన పాపం లేని" ప్రధాన యాజకుడు. యేసులో, మన పోరాటాల పట్ల సానుభూతి గల ఒక ప్రధాన యాజకుడు మనకు ఉన్నాడు. భూమి మీద యేసు జీవన శైలి ప్రధాన యాజకత్వం యొక్క పాత్రను మార్చింది. ఆయన మార్గాన్ని చూపడానికి పరలోకం నుండి భూమి పైకి వచ్చాడు, భూమి నుండి సిలువ వరకు, సిలువ నుండి సమాధి వరకు, సమాధి నుండి పరలోకానికి రావడం వలన మన రుణం తీర్చబడింది. యేసు అనే గొప్ప ప్రధాన యాజకుని ద్వారా మనం దేవుణ్ణి చేరుకోవచ్చు. అంత గొప్ప కృప యేసు ద్వారా మనకు అనుగ్రహింపబడింది.

### గొప్ప మధ్యవర్తి

మనం దేవుణ్ణి సమీపించడాన్ని యేసు సాధ్యం చేయడమే కాకుండా, హెబ్రీ పత్రికా రచయిత కూడా ధైర్యంగా అలా చేయాలని సూచించాడు. ధైర్యంగా అంటే మనం స్వేచ్ఛగా రావచ్చు, ఆత్మవిశ్వాసంతో రావచ్చు, నిరంతరం రావచ్చు. పూర్వ కాలంలో, ప్రధాన యాజకులు మధ్యవర్తులుగా ఉంటూ ప్రజల పాపాల కోసం బలులు అర్పించడం, ప్రార్థనలు చేయడం ద్వారా ప్రాయశ్చిత్తం/పాపపరిహారం చేసేవారు. వారు దేవునికి మరియు ప్రజలకు మధ్య అంతరంలో నిలిచారు. కానీ యేసు మనకు దేవునికి మధ్యవర్తిగా , మన పాపములకు ప్రాయచిత్తముగా సిలువ మీద మరణించాడు.

యేసు క్రీస్తు జనన, మరణ పునరుత్థానాల ద్వారా మనం దేవుని చేరుటకు మార్గమేర్పరచబడింది. ఆయన రక్తములో కడగబడిన వారిగా, గొప్ప ప్రధాన యాజకుడైన యేసు క్రీస్తు ద్వారా సమయోచిత సహాయము కొరకు దేవుని కృపాసనము యొద్దకు ధైర్యముగా చేరగలము (హెబ్రీ 4:16). తన స్వంత కుమారుని మన పాపములకొరకు సిలువకు అప్పగించటానికి వెనుక తీయని దేవుడు, యేసు క్రీస్తునందు ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును అనుగ్రహించెను (హెబ్రీ 1:3).

డి.ఆర్.కె. మహేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్, మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మరియు **గ్రాడ్యుయేట్,** జీడిమెట్ల జోన్, హైదరాబాద్.

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

## నవంబర్ '21 పజిల్ - 1 పేతురు (1- 5 అధ్యాయాలు)

**జవాబులు**

**అడ్డం**

1. ఆత్మ విషయంలో
2. దాసులమని
6. రక్తము
8. నశించుపోవు సువర్ణము
9. నమ్మకమైన
11. పాపము
13. పరిశుద్ధులైయుండుడి
15. దీనులకు
18. అగ్నివంటి
19. పక్షపాతము
21. ప్రార్థనల వైపు

**నిలువు**

1. ఆశీర్వాదమునకు
3. మహానందము
4. గర్జించు సింహము
5. జన్మించిన శిశువులను
8. ముష్కరులైన
10. కప్పదొకియ
12. పవిత్ర
14. అపేక్షించుడి
16. కపటవు
17. నాయ్యముగా

**విజేత:** వై. సంతోష ఇమ్మాన్యుయేల్, సంగారెడ్డి




- Sujana Kishore

**"This is now a covenant of pure grace; let no man attempt to mix work with it." – C.H.Spurgeon**

Once C.S. Lewis was asked ‘what is Christianity’s unique contribution among world religions?’, Lewis responded, “oh! That’s easy, it’s GRACE”.

Grace is an *unmerited favor of God*, *unconditional love* given to the *undeserving*. It’s a difficult concept to understand because it isn’t entirely rational.

The life of a believer is an exposition of Grace. It is revealed in different ways in our daily existence.

His SAVING GRACE, on us when we are wandering in the wilderness as Moses did –no purpose - no peace or satisfaction, God called by our name and revealed Himself to us. Moses was a gifted, well-trained person with a royal brought-up. But all his abilities were null and void. As he stood helpless tending the flock of Jethro, God spoke from the burning bush and led him to lead Israel from the slavery. It is His same mercy and grace, found us in our deserted places, delivered us from the slavery of sin.

For, by grace you have been saved through faith; and that not of yourselves, it is the gift of God-not by works, so that no one can boast. (Eph 2:8, 9)

Even if salvation by good works were possible, no man could ever be sure that he/she has performed enough of them to secure his/her salvation. Even if Adam hasn't sinned, he would only have done what he was bound to do. So, if God had rewarded him, the reward itself must have been according to grace, since creator owes nothing to the creature. For this reason, it is said, "whosoever shall call upon the name of the Lord shall be saved (Acts 2:21)". This statement doesn't have any conflicts as it says no one receives salvation except as a gift.

His SANCTIFYING GRACE helps to keep this gift of salvation. Yes! Again, it's His grace which keeps us from all trials and temptations and even from the power of Satan. We may revert, just as Peter to his profession of fishing after Jesus' resurrection. The reason may be - for paying back the taxes - not dare enough to continue as Jesus' disciple- have not understood the BIG PICTURE of his calling. Whatever, even after the similar miraculous experience, he met, it didn't sustain him. Rolls in, His grace again, filled Peter's net that they were unable to haul their nets. Jesus demonstrated His compassion and Love even when they turned back. It is His Grace alone that made their "Net Not Torn" (Jn 21:11). All of His grace is sufficient for us, working against our wavering minds and enabling us to sanctify our souls every day, making His power perfect in our weakness (2 Cor. 12: 9,10).

His SERVING GRACE, amidst our ceaseless fight against the flesh and evil, upholds us in expansion and establishment of His everlasting Kingdom. As Paul said, "For I am the least of the apostles and do not even deserve to be called an apostle-but by the grace of God I am what I am. I worked harder than all of them—yet not I, but the grace of God that was with me". (I Cor 15: 9,10). Our preaching, teaching, healing, counseling, evangelism, leadership, hospitality - all gifts we have are embraced by His grace to minister among the souls. The only reason we may forego His grace, at times, is Lack of faith. Through Faith, By His Grace we are co-workers of Jesus Christ.

Blessed are those who Count on Grace (COG) in this Do It Yourself (DIY) world that they may be partakers of Eternal Kingdom Expansion.

**Bibliography:**

1. The Holy Bible
2. "Grace", by Charles Spurgeon

**Sujana Kishore, Graduate, HCU**

# From the Secretary's Desk

**First executive committee meeting digest of 2021-2022:** Date: 28th Nov, 2021

**Word of appreciation:**

E.C. has appreciated all the EUs and EGFs for conducting National Mentoring Week successfully from Nov 1 – 7

**Workshop for Office Bearers:**

EC decided to conduct a two days workshop (physically) for all the office bearers, Divisional in-charges. (Detailed planning will be informed later)

**Staff matters:**

1. Mr.Sudhakar has been appointed as a staff on probation as he has completed 2 years as a Co-ordinator and appointed his wife Mrs. Kalyani also as Staff.
2. Mr.Nageswar Rao has been appointed as a staff on probation as he has completed 6 months as a Co-ordinator.
3. Mr.Rajkumar has been appointed as a staff as he has completed his one-year staff on probation.
4. Mr.Rahamtullah has been appointed as Office Assistant as he has completed his 6 months office assistant on probation.
5. Mr.Prasanna's (Accountant) term has been renewed for another term
6. Mr.John Bhushanam's (Editor, V.V.) term has been renewed for another term
7. Mr.Sanjay has been appointed as care taker for Study Center

**Membership drive for students and graduates:**

The EC has decided to take up membership of all students and graduates this year for the next five years and requested to send all the membership forms to state office for filing.

**State level students' conference:**

EC has decided to conduct state level students' conference on last week of February or first week of March.

**Student's district level equipper programs:**

EC has decided to conduct District Level Students' Equipper program as per the need and availability of students.

**Adoption for doubling students:**

EC has decided to request all the EGF families to adopt one senior student and one junior student for a year for doubling students.

**Affiliations:**

EC has decided to upgrade the following 4 Provisional EUs to affiliated EUs for which EC has decided to request P&E Dept. to work on it. 1. Adilabad 2. Chennur 3. Banswada 4. Zaheerabad.

**DT camps:**

EC has decided to request to conduct DT Camps during Sankranthi Holidays

**UESI-TS goals:**

a. To Proclaim Good News 1:50 : 48900

b.To win Students 1:50 : 4890
c.To make Disciples 1:2 : 1956
d.To train leaders 1:1 : 978

**RD wise ministry/focus areas/student servant leaders:**

**EC has decided...**

1. To form Revenue Divisions as per new Districts and appoint Task groups
2. To pay special attention for New Revenue Divisions at Warangal as most of the new Districts are unreached.
3. To concentrate on ministry for new 33 Districts of Telangana for functioning in full shape by 2024
4. To request RCs to work on Focus areas and Focus places to stabilize the Ministry in unreached places
5. To strengthen District Pioneering teams for reaching pioneering places
6. To develop the servant leadership from student level by taking them into the district/ region/state committees

**Finances:**

**EC has decided...**

1. To pray for the monthly need of Rs.8.7 lacs per month.
2. To pray for the need of Rs.1,90,000 for Staff Christmas gift.
3. To pray for the need of Rs.11,50,000. to complete various works at Study center.
4. To send soft copy receipts for EU and EGFs contributions.

**Best practices of UESI-TS:**

EC has decided to continue the following Best Practices which are already taken up by UESI – TS and requested the constituency to follow them scrupulously:

1. Micro Prayer Cells
2. Clearing accounts (Making zero balance)
3. EU and EGF Contribution percentages: 50% to State, 40% to National and 10% to local needs
4. Maintaining out-gone students follow up diary
5. Step-in and pray for unreached colleges (Adugupetti Adugudham)
6. To concentrate on Focus Areas
7. To concentrate on Focus Places
8. The concept of Protect and Preach
9. Mentor and Mentee (Mentoring)
10. Adopting strategies from time to time
11. The term of EU/EGF will be one year and the same committee can be extended for one more year

**Student Evangelism Teams (SET):**

1. EC has decided to postpone SPICON 2022 and concentrate on Discipling Students
2. EC has decided to encourage Student Evangelism Teams (SET) to work with the Church going students in the month of May 2022 with the main objective of Evangelism along with Career Guidance brochure and UESI Brochure ( CRC Cell)

Respectfully Submitted by
**E.J. Moses**
Executive Secretary
UESI -TS

“చెలికాడా...” అని నన్ను ప్రేమగ పిలిచిన గా పిలుపు (మత్తయి 24:50). నా బతుకుని వైబ్రేట్ చేసే రింగ్ టోన్ అయ్యుంటే గెంత బాగుండ్ను! నిజానికి గది నా రింగ్‌టోనే. ఇని ఇని అలవాటైపాయె, విసుగెత్తి పాయె. నేనెవర్ని అనుకుంటుండ్రా? గా యేసు చెలికాడ్ని. ఇస్కరియోతు యూదాని. నా స్టాండర్డే వేరు.  నా రూటే సపరేటు. సహవాసంలా నా పనికి రంగులు పులమడం, కమిటీ సమావేశాల్లా గందరి ముందు పవిత్రమైన ముద్దులు పెట్టడం నాకు మస్తు అలవాటు.

# నాలా ఉండకండ్రి!



– ఇ.ఎ.పరంజ్యోతి

నా సారు, యేసు ఓ మామూలు వడ్రంగి కొడుకే కాని ఈన ఆశలు, ఆశయాలు అద్భుతంగా ఉంటయి, అవి నావంటోనికి సమజవడం జర కష్టమాయే. ఇంక సేయడం అయితే మస్తు పరేషాన్! పానం మీదికొస్తుంటే గూడ తన పంతం వదలడాయె. మరీ గింతనా!? నా వల్ల కాదు ఈన యెంట పోవడం. ఈన శిష్యునిగా ఉండడం. గందుకే ముద్దు పెట్టేశ్న, అప్పగించేశ్న.

మంచోడే. మంచిగ ఉంటుండే కాని మరీ గింత మంచి అంటే నా వల్ల కాదాయె, కాలేదు కూడా. మొన్నకి మొన్న సత్పురుషుడని నన్నేల పిలచుచున్నావు అంటడు (మార్కు 10:28). మామూల్గ ఎవరన్న బోధకుడా అని పిలిస్తే గది ఒక పెద్ద ప్రిస్టేజి. సద్బోధకుడా అని ఈనను పిలిస్తే మాకు ఓ రేంజ్ ఫీలింగ్. ఈన మాత్రం! ఎంటైర్లీ డిఫ్ఫరెంట్ మెంటాలిటి. కష్టం ఈనతో. గప్పుడు కూడ గంతే. బరబ్బ తనతో చేతులు కలపమన్నడు. ఈనేమో నా రాజ్యం వేరంటడు. బతకడానికి లేఖనాలు వాడుకునే మా రోజుల్లో చంపెయ్యడానికి పట్టుకున్నప్పుడు గూడ, లేఖనాలు నా జీవితంలా నెరవేరాలి అంటడు. యేందీన? ఎందుకీ లొల్లి అని ఈన మాట ఇనడం బందు వెట్టి జోర్ల వాడుతున్రు మా వొల్లు. గదే నడుస్తుందిప్పుడు.

ఏ మాటకామాట చెప్పుకోవాలె. ఈన మాట్లాడ్తె మాత్రం మాకూ, మావోల్లకూ ఫ్యూజులెగుర్తె. మీగ్గాడ సేమ్ టు సేమేనా? ఈనొస్తె సాలు. సుక్కలే. ఈన మాట – జీవపు ఉట. ఈన స్పర్శ – సంపూర్ణ స్వస్థత. ఈనతో స్నేహం – స్వర్గం. ఈన ఓర్పు – పర్వతం. ఈన కనికరం – అగాధం. ఈన శ్వాస – ప్రార్థన. ఈన ఆహారం – లేఖనాల నెరవేర్పు. యిట్లాంటోనితో ఉండటం నా వరకైతె ఓ అధ్భుతం. యుగాలు దాటి నన్ను వరించిన గొప్ప వరం.

కని, ఎందుకొ. ఈన నాకు సెట్ గాలె. ఈనలాగ బత్కడం నాగ్గాలె. అందుకె ఇగ నా కమిట్మెంటు ప్రకారం ముద్దు పెట్టేశ్న. అప్పగించేశ్న. ఐపాయె, గంత ఐపాయె. ఆఖరికి అద్ది గూడ లేఖనాలు నెరవేరడానికే అని ఆయన నమ్మిండు. ఆయన పిచ్చి. ఆయన ప్రమాణం. ఆయన కొలబద్ద.

చెప్పేటంతటోడ్ని కాదు కాని చెప్తున్న. ఆ కొలబద్దతో మీ బతుకుల్ని కొలుసుకోండ్రి. మత్తయి 5:48ల మనల్ని తనతో ఈక్వల్ – ఈక్వల్‌గ బతికియ్యాలనే తన జీవి ఇంగా సావలె. గెంత అద్రృష్టవంతులు మీరూ... నా లాగ సగం సగం మనసుతో ఉండకుండ్రి. కంప్లీట్‌గ

ప్రతి దాంట్లో ఆయన స్టాండర్డు ఫాలో కండ్రి. మీ పిల్లలకు ఆశీర్వాద కారణంగ ఉండుర్రి. కాకుండ ఉండడమే మనకు ఎన్నతో పెట్టిన విద్యనే కని జర బద్రం. నాలా ఉండకుండ్రి.

మీ యంపీసీల్లా, మీ సహవాసాల్లా, మీ కమిటీల్లా, మీ ఎవాల్యుయేషన్ షీట్లల్లా ఆయన మాదిరి స్టాండర్డ్ మేంటెన్ జెయ్యండ్రి. మీ మధ్యలా గ్యాపుల్లేకుండ చూస్కోండ్రి. స్టేజీలు, కమిటీలు స్టాండర్డ్ అనుకోవడం తగ్గించి స్టేజి కింద, కమిటి లోపల, బయట ఉన్నోల్లల్లో స్టాండర్డ్ పెంచే పని మీ స్టాండర్డ్‌గ పెట్కోండ్రి. నాలా ముద్దులు పెట్టకుండ్రి. అన్నీ తెలిసి, నేనా ప్రభువా! అనడం ఇక ఆపండ్రి.


**ఇ.ఎ.పరంజ్యోతి**, గ్రాడ్యుయేట్, జడ్చర్ల

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

## పుస్తక పరిచయం



**పుస్తకం : నేనాయనను చూడగానే**
**రచయిత : రాయ్ హెస్సన్**
**పేజీలు : 110**
**పబ్లిషర్ : జియస్ బుక్స్**
**వెల : 60/-**




ప్రస్తుతం ఉన్న విశ్వాసులు, పూర్తికాల సేవకులు దర్శనములు చూస్తున్నామని చెబుతూ ప్రచారం చేస్తూ ఉండడం మనం చూస్తుంటాం. వారు చూసి ఉండవచ్చు. వారి జీవిత విధానం మనం గమనిస్తే, దర్శనములు చూసిన దానిని బట్టి ఇతరుల కంటే చాలా గొప్పవారని తలస్తుంటారు. బైబిల్‌లో దేవుడు చాలమందికి దర్శనాల్ని చూపిస్తూ, మాట్లాడుతూ వచ్చాడు. తర్వాత వారి జీవన విధానంలో చాలా మార్పులు వచ్చాయని మనం గమనించగలం. వారి జీవితాల గురించి, మార్పును గూర్చి ఈ పుస్తకం మనకు వివరిస్తుంది.

ఈ పుస్తకంలో ముఖ్యంగా ‘4’ దర్శనములు వివరించబడ్డాయి.

1. యెషయా ఆయనను చూడగానే తన పాపములను ఒప్పుకుంటు తన జీవితంలో చాలా వినయం కనిపిస్తుంది “అయ్యో, నేను అపవిత్రమైన పెదవులు గలవాడను”. “నేను నశించితిని” అని తన జీవితాన్ని పరిశీలించుకొని ఆ దర్శనం తరువాత వినయపూర్వక జీవితాన్ని గమనించగలం (యెషయా 6:1-9).
2. తార్సువాడైన సౌలు దేవుని చూడగానే తన జీవితంలో ఎంతో మార్పును మనం గమనించగలం, ప్రభు పరిచర్య కొరకు ఎంతో తగ్గించుకొన్న జీవితం గలవాడుగా మారాడు. తన ప్రాణాలు ప్రభువు కొరకు అర్పించడానికి కూడా సిద్ధపడ్డాడు.
3. శిష్యులు ఆయనను చూడగానే వారి భయం, పిరికితనం తొలిగిపోయాయి. వారి జీవితాల ద్వారా క్రీస్తును చూపిస్తూ తమను తాము తగ్గించుకుంటూ ఎంతో గొప్ప పరిచర్య చేసారు.
4. యెహోషువా యెరికో యుద్ధానికి ముందు పొందిన దర్శనము, అతనిపైన, తరువాత అతను చేసిన యుద్ధాలపైన చూసిన ప్రభావాన్ని మనం గమనిస్తాం. ఆ దర్శనం అతని జీవితాన్ని ప్రభావితం చేస్తూ, అనేకమందికి ఆశీర్వాదకరంగా మార్చింది.

ఈ విధంగా ఈ పుస్తకంలో చాలా విషయాలు మనం నేర్చుకోగలం. దేవుడు మనతో మాట్లాడితే (లేదా) ఆయన దర్శనం కలిగిన మనం జీవితంలో వినయం, ధైర్యం, నాయకత్వం ప్రదర్శిస్తూనే మనలను మనం తగ్గించుకొని జీవించడం ప్రారంభిస్తాం. దేవుడు మనకిచ్చిన దర్శనంతో పాటు ఏంతో యదార్థంగా మనలను మనం పరిశీలించుకోవడానికి ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతూ, మన ఆత్మీయ జీవితమును వృద్ధి పరుస్తుంది. అందరు ఈ పుస్తకం కొని చదవాలని ప్రార్థన.

సి. రఘుపతి, స్టాఫ్, ఆదిలాబాద్

# Excellence *In Studies*

- Kodanda Ram



## Introduction

"I had applied for the nuclear submarine program, and Admiral Rickover was interviewing me for the job. For many years Admiral Hyman Rickover was the head of the U.S. Nuclear Navy. It was the first time I met Admiral Rickover, and we sat in a large room by ourselves for more than two hours, and he let me choose any subjects I wished to discuss. Very carefully, I chose those about which I knew most at the time - current events, seamanship, music, literature, naval tactics, electronics, gunnery - and he began to ask me a series of questions of increasing difficulty. In each instance, he soon proved that I knew relatively little about the subject I had chosen. He always looked right into my eyes, and he never smiled. I was saturated with cold sweat. Finally he asked a question and I thought I could redeem myself. He said, "How did you stand in your class at the Naval Academy?" Since I had completed my sophmore year at Georgia Tech before entering as a plebe, I had done very well, and I swelled my chest with pride and answered, "Sir, I stood fifty-ninth in a class of 820!" I sat back to wait for the congratulations - which never came. Instead, the question: "Did you do your best?" I started to say, "Yes, sir," but I remembered who this was and recalled several of the many times at the Academy when I could have learned more about our allies, our enemies, weapons, strategy, so on and so forth. I was just human. I finally gulped and said, "No, sir, I didn't always do my best." He looked

at me for a long time, and then turned his chair around to end the interview. He asked one final question, which I have never been able to forget - or to answer. He said, "Why not?" I sat there for a while, shaken, and then slowly left the room." The one, who was interviewed, was Jimmy Carter and he became the President of America after some years.

## Why Excellence

**Source of Excellence:** Our God is excellent. His name is excellent (Ps 8: 1, 148:13). He is the source of excellence and we are made in his image (Gen 1:26).

**Call for Excellence:** We are called for excellence. We are asked to pursue True, Noble, Pure, Lovely, Admirable things (Phil 4:8). We are called to do it for God (Col 3:23).

**Excellence for God's Glory:** Our excellence is for His glory (Mat 5:16). Being excellent in whatever we do is the will of God for our lives. Our Lord wants us to be the "light of the world" (Mat 5:14). Being the light of the world, we can bring people to our Lord. I would like you to remind the famous saying - "Actions speak louder than words". So the best way to glorify God is showing excellence in our life.

**Everyone is called for excellence:** Excellence is for all, not for a few. Though everyone cannot excel in all areas, you and I are called to excel in those areas which are meant for you and me specifically.

## Meaning of Excellence

Excellence means

- being your best
- being better tomorrow than you were yesterday
- matching your practice with your potential
- rising above the level of mediocrity

Above all, excellence means living as Christ wants us to live.

Excellence is a journey. Daniel excelled. It didn't happen in a day. He started it. Then he continued to improve until he died.

## Excellence vs Success

Sometimes these two words are used interchangeably. However, they are not necessarily the same. Success is perceived as being prosperous, gaining lot of wealth, fame etc… With excellence, you might or might not get all these things. There are several examples of people who excelled but not prosperous, starting with the Lord Jesus Christ himself, who excelled but not prospered in worldly standards. There is nothing wrong to be prosperous. However, that's not the only criteria to measure excellence. Christian excellence sets much higher standards compared to the world. We were told that we need to do all things as if finally God evaluates it.

## Models from Bible

Joshua, Daniel, Joseph and David are some role models for us to follow

## The Excellence Journey

### Education is call for a student

As members of UESI, we all work towards achieving. Just like organizations have vision/call, each one of us has a call given by God. A student is called to study. We need to do everything for



God and His Glory by fulfilling the call. When we have this sense, we will do our best.

### Aim/Dream High

It's told about Wendy Stoker a nineteen year old in Iowa. "When she was 18, she was placed third in the State diving championship. She worked two hours a day for four years to get there. When she was 19, she worked twice as hard and has earned number two position in the university team. She was aiming for the National finals. She was carrying a full academic load. She found time for bowling and is also a water skier. But what was remarkable was her typing. She could type forty-five words a minute on her type write – with her toes. Did I fail to mention? Wendy was born without arms".

Two things are to be learnt from this lady. (1) What we can conceive and believe, we can achieve. (2) We can look beyond our perceived disabilities to the full potential that pulsates within us.

### Be Proactive

In famous book "Seven habits of highly effective people", Stephe Covey talks about being Proactive as the first habit. Proactive means, you take control of things. In every situation and every moment you always look for what you have to do, rather than blaming others and circumstances.

### Character Counts

William Menninger said, "Six essential qualities that are the key to success: Sincerity, Personal Integrity, Humility, Courtesy, Wisdom, Charity". If you want to excel, you should primarily work on your character and then on your skills/abilities/qualifications etc. Do you remember the fruit of the spirit specified in Galatians. Fruit is more of what we are than what we do/have.


### Set SMART Goals towards Excellence

You need to break your subjects into small goals/parts. The goals you set for yourself should be SMART. SMART is an acronym that can be used to help ensure that effective goals are set.

**S - Specific**
**M - Measurable**
**A - Attainable**
**R - Relevant**
**T - Time-bound**

### Plan and Prioritize (Time Management)

Put first things first. Learn to say no to other things. You can use tools like Planner/Organizer. You should have a daily schedule and list of "things to be done".




Know the difference between urgent and important activities. You need to work on how to redeem time. If you are always busy, that doesn't necessarily mean you are using your time effectively.

### Work Hard

There is no short cut for excellence except hard work.

## Don't Procrastinate

Remove the word "tomorrow" from your dictionary.

## Have consistent and disciplined life

Your journey shouldn't be like 2 steps ahead and 3 steps back or like a wave in an Ocean. You should be consistent.

## Think Positive and Learn from failures

Don't be disappointed if you face any failures. Learn from them and move on. Always think positive.

## Review and Revise periodically. Be accountable

You should review whether you are achieving what you have planned for over the weeks and months. There should be a fixed review schedule. For example daily review when you are about to go to bed and weekly review on Saturday evenings, Monthly reviews on 1st of a month etc… Revise the plans to be more realistic based on your experience. You should be accountable to God and to yourself, as if you are standing before God in final judgment. If possible you should have some-one close to you, who has concern and prays for you, to whom you should be accountable. You should give him/her all your plans, targets and results as well.

## For better results

- Listen during lectures and take good classroom/running notes
- Start studying as soon as classes begin. Read the topic on the same day along with the class notes. The benefit is you need less time to absorb information
- Regular/fixed study time, helps a lot

While Studying

- Have a notebook and pen
- Create review tools, such as Flash cards (formulas, words etc.), Outlines (Points, subheadings), Summaries.

This helps you organize and remember information as well as condense material to a manageable size. Use 3' x 5' cards to review important information. Write ideas, formulas, concepts and facts on cards to carry with you. Study on the bus, in waiting rooms or whenever you have a few extra minutes.

- Try to think different ways you can get questions
- Review
  Diagram
  Outline (Subheading and Diagram)
  Compare, correct read again
- Take two minutes break after 30 mins

- If the topic is difficult one, repeatedly write and practice
- Don't waste your time with Television, Roaming around, Friends, Internet, Telephone, Sports, Thoughts, Sleep, Food and Laziness
- Read other books related to the subject. The idea is not just getting marks, but gaining knowledge.

## Work on Soft skills and Technical Skills

- ✦ Language and Communication Skills
- ✦ Reasoning
- ✦ Analytical Skills
- ✦ Current affairs
- ✦ Computer/Internet
- ✦ Typing
- ✦ Programming (if applicable)
- ✦ Relational

---

**Kodanda Ram,** Senior Director, Oracle and Graduate in HCU Zone



“Where there is much prayer, there will be much of the Spirit; where there is much of the Spirit, there will be ever-increasing prayer” – Andrew Murray

# డిసెంబర్ 2021 ప్రార్థనాంశాలు

## స్టేట్ ఆఫీస్ & స్టడీ సెంటర్

స్టేట్ సెక్రటరీ: దాసరి రాజేష్, ఆఫీస్ అసిస్టెంట్: యం. గిద్యోను, అకౌంటెంట్: వై. ప్రసన్న కుమార్, మేనేజింగ్ ఎడిటర్: కె. జాన్ భూషణం, ఆఫీస్ అసిస్టెంట్: యస్‌కె. రహమతుల్లా, కేర్ టేకర్: సంజీవులు

## సెంట్రల్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: హైదరాబాద్ - సహో. సిహెచ్.వి. కృష్ణమాచార్యులు
రంగారెడ్డి - సహో. జి. జోషి
స్టాఫ్:
హైదరాబాద్- సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ
హైదరాబాద్ -సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి
రంగారెడ్డి-సహో.ఎ.అప్పారావ్ & సహోదరి సుజానా వెస్టన్
స్టాఫ్ కో-ఆర్డినేటర్: వికారాబాద్ - బి.రామకృష్ణ

**సనత్‌నగర్:** జరిగిన ఫెలోషిప్ రిట్రీట్, విద్యార్థినీల గాస్పల్ ఈవినింగ్‌ను బట్టి స్తుతించండి.

కాన్సర్‌తో బాధపడుతున్న వెంకటరావు తల్లి అంజమ్మ గారికి స్వస్థత, రక్షణ కొరకు, బ్రదర్ మధు కుటుంబం సంపూర్ణ స్వస్థత కొరకు ప్రార్థించండి.

**శంకర్‌పల్లి:** మంచిగా జరుగుతున్న విద్యార్థినీల బిబియస్, ఇజియఫ్ క్రమంగా, అర్థవంతంగా జరుగుతున్నందుకు, గాస్పల్ రిట్రీట్ మంచిగా జరిగినందుకు స్తుతించండి.

విద్యార్థినీల ఇబియస్, విద్యార్థుల ఇబియస్, బిబియస్‌లు ఆరంభం, ఇయర్‌ప్లాన్, గాస్పల్ రిట్రీట్‌లో రక్షణ పొందిన వారి కొరకు ప్రార్థించండి.

**హయత్‌నగర్:** ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

క్రమంగా బిబియస్, ఇబియస్, యంపిసి జరుగునట్లు, సిస్టర్ చిన్నారి ఉద్యోగం, బ్రదర్ విజయ్ ప్రయాణం, బ్రదర్ పాల్ గవర్నమెంట్ ఉద్యోగం, సంధ్యకు ఓయు క్యాంపస్‌లో యంఎస్‌డబ్ల్యు సీట్, బ్రదర్ కోటేశ్వరరావు, సిస్టర్ రత్న గవర్నమెంట్ ఉద్యోగాల కొరకు, బ్రదర్స్ బాలాజి, గాబ్రియేల్‌ల ఆత్మీయ జీవితం, బ్రదర్ శ్రీనుకు జ్వరం తగ్గునట్లు మరియు వివాహం కొరకు, బ్రదర్ జానకిరాం వివాహం, కుటుంబ సభ్యుల రక్షణ కొరకు ప్రార్థించండి.

**బిహెచ్ఇయల్:** ఇంతవరకు అందరికి దేవుని భద్రతను బట్టి స్తుతించండి.

అందరి ఆత్మీయ ఎదుగుదల, చదువు కొరకు, క్రిస్మస్ ప్రోగ్రామ్స్, నూతన కాంటాక్ట్స్, ఆన్‌లైన్ బైబిల్ స్టడీస్ అర్థవంతంగా జరుగునట్లు, యంపిసిలు, కోవిడ్ పరిస్థితుల్లో అందరి భద్రత, ఆన్‌లైన్ ఇజియఫ్‌కు అందరు క్రమంగా హాజరయ్యేటట్లు, ఇజియఫ్ కమిటీ కొరకు ప్రార్థించండి.

**బోయన్‌పల్లి:** కంబైన్డ్ గ్యాదరింగ్ మంచిగా జరిగినందుకు, హాజరైన 15 మందిని బట్టి స్తుతించండి.

ప్రేయర్ వాక్స్ క్రమంగా జరుగునట్లు, విద్యార్థినీల విద్యార్థులకు బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**కూకట్‌పల్లి:** జేఎన్‌టీయూ, జిడిసి, విఎన్ఆర్ విజేఐఇటి, గోకరాజు విద్యార్థులకు గాస్పల్ ఈవినింగ్ మంచిగా జరిగినందుకు, రక్షణ పొందిన 23 మంది, నవంబర్ 4న జరిగిన మెంటరింగ్ దేను బట్టి స్తుతించండి.

జేఎన్‌టీయూ, జిడిసి, విఎన్ఆర్ విజేఐఇటి, గోకరాజు కాలేజీలలో మరింత మంది విద్యార్థులను రీచ్ అయ్యేటట్లు, హైదర్‌నగర్, బాచుపల్లి, నిజాంపేట, ప్రగతి నగర్‌లలో ఉన్న శ్రీచైతన్య విద్యార్థుల క్యాంపస్‌లలో బైబిల్ స్టడీస్ తిరిగి ప్రారంభించునట్లు మరియు క్రమంగా జరుగునట్లు, ఇయు, ఇజియఫ్ కమిటీ మెంబర్స్, అవివాహిత మరియు నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్ కొరకు ప్రార్థించండి.

**సన్‌సిటి జోన్:** ఇబియస్ ఆరంభమైనందుకు, నూతన కమిటీని బట్టి స్తుతించండి.

క్రిస్మస్ ప్రోగ్రామ్స్, బిబియస్‌ల ఆరంభం, నూతన విద్యార్థుల కాంటాక్ట్స్, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, సిస్టర్ శ్రీవాణి జాబ్ ట్రాన్స్‌ఫర్ కొరకు ప్రార్థించండి.

**గచ్చిబౌలి:** ఇంతవరకు దేవుని భద్రత, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

జరగనున్న క్రిస్మస్ ప్రోగ్రామ్‌ల కొరకు ప్రార్థించండి.

**ఏయూ జోన్:** ఇనాగురల్ మంచిగా జరిగినందుకు, నూతన

కమిటీ ఏర్పడినందుకు స్తుతించండి.

సిస్టర్ శ్యామలా ఆరోగ్యం, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, క్రిస్మస్ ప్రోగ్రామ్స్, నూతన ఇబియస్‌ల ఆరంభం కొరకు ప్రార్థించండి.

**వికారాబాద్:** జరిగిన ఇసి, క్రమంగా జరుగుతున్న ఉదయకాల ప్రార్థనలను బట్టి స్తుతించండి.

గర్ల్స్ మినిస్ట్రీలో దేవుని నడిపింపు నిమిత్తం, క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌లో చక్కగా సువార్త ప్రకటించబడాలని ప్రార్థించండి.

**రామంతాపూర్:** దేవుని కాపుదల, ఫిజికల్‌గా జరిగే బిబియస్‌ను బట్టి స్తుతించండి.

విద్యార్థుల చొరవ, జోన్‌లో జరిగే క్రిస్మస్ ప్రోగ్రామ్, బాయ్స్ కోసం నూతన ఇబియస్, గర్ల్స్ స్టూడెంట్స్ కాంటాక్ట్, బ్రదర్ చైతన్య ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**సౌత్ తెలంగాణ**

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నల్గొండ – సహో. జి.సుందరం
మహబూబ్‌నగర్ – సహో. వెంకటస్వామి
స్టాఫ్:
కోదాడ – సహో.సి.హెచ్. ప్రభాకర్
మహబూబ్‌నగర్ – సహో. రాజ్ కుమార్
స్టాఫ్ కో–ఆర్డినేటర్ : నల్గొండ – సహో.సుధాకర్ & సహోదరి కళ్యాణి

**నల్గొండ:** స్టాఫ్ సుధాకర్ వివాహం మంచిగా జరిగినందుకు స్తుతించండి.

సిస్టర్ కృష్ణవేణి కుటుంబం, భర్త మరియు కుమారుని రక్షణ కొరకు, కుమారుని చదువు కొరకు, రికి, స్టీఫెన్‌ల చదువు మరియు రక్షణ, సిస్టర్స్ సంధ్య మరియు ప్రభావతిల ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**కొత్తకోట:** ఇంతవరకు పరిచర్యలో దేవుని నడిపింపు, అందరి ఆరోగ్యాన్ని బట్టి స్తుతించండి.

విద్యార్థుల పరిచర్య కొరకు ప్రార్థించండి.

**పెబ్బేర్:** విద్యార్థులకు మొదటిసారి బైబిల్ స్టడీ ఆరంభించబడినందుకు, మంచిగా జరిగిన హాఫ్ డే రిట్రీట్, ఇజియఫ్ కమిటీని బట్టి స్తుతించండి.

విద్యార్థినీ విద్యార్థులకు బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, గ్రాడ్యుయేట్స్ పరిచర్యలో చొరవ తీసుకునేటట్లు ప్రార్థించండి.

**భువనగిరి:** ఇసి ఫాలోఅప్ మంచిగా జరిగినందుకు స్తుతించండి.

విద్యార్థుల కాంటాక్ట్స్, బిబియస్, ఇబియస్, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, ఔట్‌గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ కొరకు, గ్రాడ్యుయేట్స్ పరిచర్యను, ఉద్యోగమును బ్యాలెన్స్ చేసుకొనునట్లు, సెమిస్టర్ పరీక్షలు, గ్రాడ్యుయేట్స్ కుటుంబాలు, వారి పిల్లల ఆత్మీయ ఎదుగుదల, సిస్టర్ కృపాభారతి ఆరోగ్యం, జాయ్ సెమిస్టర్ పరీక్షల కొరకు ప్రార్థించండి.

**వనపర్తి:** మంచిగా జరిగిన ఫెలోషిప్ రిట్రీట్, బిబియస్, ఇబియస్‌లు మంచిగా జరుగుతున్నందుకు, అందరికి మంచి ఆరోగ్యాన్ని బట్టి స్తుతించండి.

టెస్టిమొని రిట్రీట్, క్రిస్మస్ ప్రోగ్రామ్స్ కొరకు, సిస్టర్ నివేదిత సుఖప్రసవం, మంచి ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**మహబూబ్‌నగర్:** యంపిసిలు క్రమంగా జరుగుతున్నందుకు, జరిగిన ఇవాంజలిస్టిక్ రిట్రీట్, హాజరైన 12 మందిని బట్టి స్తుతించండి.

రిట్రీట్‌కు హాజరైన వారికి ఫాలోఅప్, క్రిస్మస్ ప్రోగ్రామ్స్, అవుట్‌రీచ్ అడ్డకల్‌లో క్రిస్మస్, జరగబోయే క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌లో అందరు చొరవ తీసుకుని సువార్త ప్రకటించునట్లు ప్రార్థించండి.

**కోదాడ:** బిబియస్‌లు క్రమంగా జరుగుతున్నందుకు, నూతనంగా అంగీకరించిన వారికి జరిగిన ఫాలోఅప్స్‌ను బట్టి స్తుతించండి.

పరీక్ష ఫలితాలు, యంపిసిలు, క్రిస్మస్ ప్రోగ్రామ్స్, నూతన ఇబియస్‌ల ఆరంభం కొరకు ప్రార్థించండి.

**మిర్యాలగూడ:** ఫెలోషిప్ రిట్రీట్ మంచిగా జరిగిన దానిని బట్టి, నూతనంగా రెండు గర్ల్స్, ఒక బాయ్స్ ఇబియస్ ప్రారంభించబడిన దానిని బట్టి స్తుతించండి.

బిబియస్, ఇబియస్ అర్థవంతంగా జరుగునట్లు, విశ్వాస విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, అన్ని కుటుంబాలు మరియు పిల్లల కోసం, సిస్టర్ రూత్ ఆరోగ్యం కోలుకోవాలని ప్రార్థించండి.

**హుజూర్‌నగర్:** గత నెలలో జరిగిన పరిచర్య, మెంటరింగ్ ప్రోగ్రామ్, క్రమంగా జరుగుతున్న ఇజియఫ్, బిబియస్, యంపిసి, ప్రేయర్‌వాక్స్, అందరికి భద్రతను బట్టి, బబ్లూను సిఎంసి హాస్పటల్‌లో చూపించగలిగినందుకు స్తుతించండి.

డిటి, ఇసికు హాజరైన వారి కొరకు, మిని ఇసి నిర్వహించడానికి, ఇంటర్ పరీక్ష ఫలితాలు, పరిచర్యలో గ్రాడ్యుయేట్స్ చొరవ, డా॥ మనోహర్ మోకాలి నొప్పి తగ్గునట్లు, సిస్టర్ మేరి కాలినొప్పి తగ్గునట్లు, హన్నా ఆరోగ్యం కొరకు, బ్రదర్ లింగయ్య మరియు సిస్టర్ హదస్సా కుటుంబానికి సంతానం, దాసు, బబ్లూ, మ్యాగిలకు ఆరోగ్యం, విద్యార్థులందరూ క్రమంగా క్వయిట్ టైం చేసుకునేలా ప్రార్థించండి.

**నార్త్ తెలంగాణ**

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్ రావ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:
ఆదిలాబాద్ – సహో. ఆర్.రమేష్ (జాన్ వెస్లీ)
కరీంనగర్ – సహో.డి.రాము
స్టాఫ్:
కరీంనగర్ – సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్ :ఆదిలాబాద్ – సహో. సి.రఘుపతి
స్టాఫ్ కో–ఆర్డినేటర్ : మంచిర్యాల – సహో. కె.కిరణ్ కుమార్

**నిర్మల్:** జరిగిన ఇసిని, బ్రదర్ ఆనంద్‌కు వచ్చిన ఉద్యోగాన్ని బట్టి స్తుతించండి.

ఇసికి హాజరైన వారి ఆత్మీయ ఎదుగుదల, స్థానిక విద్యార్థుల కొరకు, డిటికి విద్యార్థుల సిద్ధపాటు, గ్రాడ్యుయేట్స్ ఉద్యోగమును, పరిచర్యను బ్యాలెన్స్ చేసుకొనునట్లు ప్రార్థించండి.

**చెన్నూర్:** బైబిల్ స్టడీస్, ఇజియఫ్ ఫిజికల్‌గా ఆరంభమైనందుకు స్తుతించండి.

శివ శేఖర్, ఇతర విద్యార్థుల పై చదువుల నిమిత్తం, బ్రదర్ శ్యామ్‌కు సంపూర్ణ స్వస్థత కొరకు ప్రార్థించండి.

**మంచిర్యాల:** ఫాలోఅప్‌కు 7గురు విద్యార్థినీలు హాజరైనందుకు స్తుతించండి.

సీనియర్ గ్రాడ్యుయేట్ బ్రదర్ రవీంద్రనాథ్ అనారోగ్యం నుండి త్వరగా కోలుకునేటట్లు, ఫాలోఅప్‌కు హాజరైన వారి ఆత్మీయ ఎదుగుదల, వారికి బైబిల్ స్టడీ ఆరంభించునట్లు ప్రార్థించండి.

**అదిలాబాద్:** బ్రదర్ సుధాకర్ భార్య కృష్ణవేణికి తోషం గ్రామంలోని హాస్పిటల్‌లో కాంట్రాక్ట్ బేస్ మీద ఉద్యోగం వచ్చినందుకు, బ్రదర్ జాన్‌వెస్లీ కుమారుడు జెష్రూన్ వివాహం జరగడానికి దేవుడు కృప చూపించినందుకు స్తుతించండి.

సింగిల్ గ్రాడ్యుయేట్ బ్రదర్ ప్రశాంత్ (టీచర్)కు 3 నెలల క్రితం వారికోసిల్ ఆపరేషన్ జరిగింది అయిన నొప్పి తగ్గట్లేదు సంపూర్ణ స్వస్థత కొరకు, ఇజియఫ్ మీటింగ్స్ రెగ్యులర్‌గా జరుగునట్లు, ఇయు పరిచర్యలో గ్రాడ్యుయేట్స్ చొరవ కొరకు ప్రార్థించండి.

**కరీంనగర్:** ఇంజనీరింగ్ విద్యార్థులకు బిబియస్ ఆరంభించగలిగినందుకు, ఇయు సండే, ఫెలోషిప్ రిట్రీట్‌ను బట్టి స్తుతించండి.

ఇయు సండే, క్రిస్మస్ ప్రోగ్రామ్స్, విద్యార్థులు పరిచర్య దర్శనమును అర్థం చేసుకొనేటట్లు ప్రార్థించండి.

**జేఎన్‌టీయూ కొండగట్టు:** విశ్వాసుల విద్యార్థులు క్రమంగా ప్రార్థనకు హాజరవుతున్నందుకు స్తుతించండి.

ఇతర స్థలాల నుండి విశ్వాస విద్యార్థులు క్యాంపస్‌లో చేరునట్లు, ఫైనల్ ఇయర్ విద్యార్థుల ఉద్యోగం కొరకు, ఆదివారం ఆరాధనకు, సెమి క్రిస్మస్ నిర్వహించుటకు పర్మిషన్ లభించునట్లు ప్రార్థించండి.

**కాటారం:** గ్రాడ్యుయేట్ హెల్పర్‌గా సిస్టర్ జ్యోతి జాయిన్ అయినందుకు, కోవిడ్ పరిస్థితుల్లో ఇంతవరకు అందరి కాపుదల మరియు భద్రతను బట్టి స్తుతించండి.

సిస్టర్ జ్యోతి ఆరోగ్యం, ప్రయాణం, పరిచర్య కొరకు, సిస్టర్ భవాని ఆరోగ్యం, సుఖప్రసవం కొరకు ప్రార్థించండి.

**జగిత్యాల:** ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

ఫిజికల్ గ్యాదరింగ్, అగ్రికల్చర్ కాలేజిలో పరిచర్య ఆరంభం, విద్యార్థినీ విద్యార్థుల హాస్టల్స్‌లో పరిచర్య కొరకు ప్రార్థించండి.

**జమ్మికుంట:** సిస్టర్ ఎస్తేర్‌కు దేవుడనుగ్రహించిన పాపను బట్టి, బ్రదర్ రాజ్‌కుమార్‌కు కరీంనగర్‌లో ఉద్యోగం వచ్చినందుకు స్తుతించండి.

పరిచర్యలో గ్రాడ్యుయేట్స్ చొరవ, కొత్త కాలేజీలను రీచ్ అయ్యేటట్లు, ఇబియస్ ఆరంభించేటట్లు ప్రార్థించండి.

**మెట్‌పల్లి:** ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు, కోవిడ్ పరిస్థితుల్లో ఇంతవరకు దేవుని భద్రతను బట్టి స్తుతించండి.

ఇజియఫ్ క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు, బైబిల్ స్టడీస్ తిరగి ఆరంభించునట్లు, అవివాహిత, నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్ కొరకు ప్రార్థించండి.

**ఖనాపూర్:** ఇసి మంచిగా జరిగినందుకు, విద్యార్థుల పరీక్షలను బట్టి స్తుతించండి.

విద్యార్థుల పరీక్షా ఫలితాలు, ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**ఈస్ట్ తెలంగాణ**

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో.వేణు
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:
ఖమ్మం – సహో.సుధాకర్
వరంగల్ – సహో.టి.నాగరాజ్
స్టాఫ్:
వరంగల్ – సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: ఖమ్మం – సహో.పి.నాగేశ్వరరావు

**వరంగల్:** ఈ మహమ్మారి కాలంలో విద్యార్థులు, గ్రాడ్యుయేట్ కుటుంబాలకు దేవుని కాపుదల, క్రిస్మస్ ప్రోగ్రామ్స్ మరియు స్పీకర్ల ప్రణాళికను బట్టి సుత్తించండి.

క్రిస్మస్ ప్రోగ్రామ్స్ చక్కగా జరుగునట్లు, ఫలభరితమైన ఇబియస్, బిబియస్, యంపిసిలు, స్టాఫ్ కుటుంబం, పరిచర్య, ప్రయాణం మరియు పిల్లల కొరకు, విద్యార్థుల పరీక్షలు, ఆత్మీయ జీవితం, పరిచర్యలో సీనియర్ విద్యార్థులు చొరవ కొరకు ప్రార్థించండి

**వెస్ట్ తెలంగాణ**

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహో. బి. విజయ్ కుమార్
మెదక్ – సహో. ఇమ్మాన్యుయేల్
స్టాఫ్:
సంగారెడ్డి – సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉష
కామారెడ్డి–సహో.సి.సిహెచ్.నాగరాజ్ & సహోదరి శాంతి

**నర్సాపూర్:** బిబియస్, ఇజియఫ్, వన్ డే రిట్రీట్ మంచిగా జరిగినందుకు, హాజరైన 30 మందిని బట్టి స్తుతించండి.

సిస్టర్ మంజూష పిహెచ్‌డి వర్క్, విద్యార్థినీల పరిచర్య, ఇయు సండే కొరకు ప్రార్థించండి.

**జహీరాబాద్:** క్రమంగా జరుగుతున్న ఇజియఫ్, బిబియస్‌లు, పైడుగుమల్లిలో నూతన బిబియస్ ఆరంభమైనందుకు, కొత్తగా వస్తున్న బ్రదర్ రోశయ్య కుటుంబాన్ని బట్టి, కాలేజిలు, స్కూల్స్ తిరిగి ప్రారంభమైనందుకు స్తుతించండి.

అందరి ఆత్మీయ ఎదుగుదల, ఆరోగ్యం, క్రిస్మస్ ప్రోగ్రామ్స్, సువార్త ప్రకటన, సిస్టర్ దీపిక రక్షణ, సిస్టర్ సునంద ఉద్యోగం, వివాహం, బ్రదర్ రాహుల్ ఉద్యోగం, కుటుంబ రక్షణ, స్కూల్‌కు వెళ్తున్న విద్యార్థుల కొరకు,

పరిచర్యను బ్యాలెన్స్ చేసుకునేటట్లు, బ్రదర్ అనిల్‌కు మంచి ఉద్యోగం, అభిషేక్‌కు జేఎన్‌టీయూలో సీటు వచ్చునట్లు, ఆత్మీయ ఎదుగుల, ఆర్థిక అవసరాల కొరకు ప్రార్థించండి.

**పఠాన్‌చెరువు:** జరిగిన ఫెలోషిప్ రిట్రీట్, సిస్టర్ దీప్తి పఠాన్ చెరువు నుండి నార్త్ ఇండియాకు వెళ్ళిన దానిని బట్టి, ప్లాన్ చేసిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్ నిమిత్తం స్తుతించండి.

పఠాన్‌చెరువు, ఇస్నాపూర్, బండ్లగూడలో క్రమంగా, అర్థవంతంగా బిబియస్ జరుగునట్లు, 5 క్రిస్మస్ ప్రోగ్రామ్స్, విద్యార్థుల రక్షణ, కిరణ్ పాల్ మరియు అతని స్నేహితుల ఆత్మీయ ఎదుగుదల, చదువు మరియు కుటుంబం కొరకు ప్రార్థించండి.

**సంగారెడ్డి:** రెగ్యులర్ ఇయు, ఇజియఫ్, ఉదయం మరియు సాయంత్రం సిస్టర్స్ ప్రేయర్స్, బ్రదర్ సునీల్ కుమార్‌కు పెబ్బేర్‌లో కొత్త ఉద్యోగం వచ్చినందుకు, డ్రిజిల్‌కు వచ్చిన నూతన ఉద్యోగం, బ్లెస్సీకి యం.టెక్ సీటు వచ్చిన దానిని బట్టి స్తుతించండి.

రెగ్యులర్ ఇయు, ఇజియఫ్, జోగిపేట మరియు సదాసివపేట స్థలాలను చేరుకోవడానికి, రూత్ మరియు దెబోరా హాస్టళ్లలో బైబిల్ స్టడీస్ ప్రారంభించేందుకు, బ్రదర్ సునీల్ కుమార్ కుటుంబం కర్నూల్‌కు బదిలీ, స్కూల్ అడ్మిషన్, మంచి సహవాసం, స్టాఫ్ ఫ్యామిలీ శ్రీనివాస్ మరియు టెస్సీ ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**నిజామాబాద్ జోన్-1:** సిస్టర్ జ్యోతికి దేవుడనుగ్రహించిన బాబును బట్టి, బ్రదర్ ఆనంద్ రాజ్ కుటుంబం కోవిడ్ నుండి పూర్తిగా కోలుకున్నందుకు స్తుతించండి.

బిబియస్‌లు క్రమంగా మరియు అర్థవంతంగా జరుగునట్లు, సిస్టర్స్ ప్రణీత, ఫైసీల సుఖప్రసవం కొరకు ప్రార్థించండి.

## UNIP Cell Prayer Points

1. To find suitable graduate members for the cell.
2. To identify different pockets and opportunities for URBAN ministry all over the state, especially in the Central Telangana region.
3. For ongoing morning prayers twice a month for Neighbours (first and last Friday).
4. To plan a Christmas dinner for Urdu university students.
5. For the spiritual growth of believing students Pradeep and Benjamin of Urdu university, Gachibowli.



### ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు విజ్ఞప్తి

**జనవరి నెలలో వచ్చే ప్రార్థనాంశాలకు డిసెంబర్ 15వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు** editorvv2018@gmail.com **కు పంపించగలరు.**

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

## వార్తలు

- ఫార్ములావన్ (ఎఫ్1) రేసింగ్‌లో ఏడుసార్లు ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన బ్రిటన్ డ్రైవర్ లూయిస్ హామిల్టన్‌ను ఇక నుంచి 'సర్' లూయిస్ హామిల్టన్‌గా పిలవనున్నారు.

- **ఎస్‌బీఐలో 1226 సర్కిల్ బేస్డ్ ఆఫీసర్ పోస్టులు**

**మొత్తం పోస్టుల సంఖ్య:** 1226 (రెగ్యులర్-1100, బ్యాక్‌లాగ్-126)
**అర్హత:** ఏదైనా డిగ్రీ/తత్సమాన ఉత్తీర్ణులవ్వాలి.
**వయసు:** 01.12.2021 నాటికి 21 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి.
**ఎంపిక విధానం:** ఆన్‌లైన్ రాతపరీక్ష(ఆబ్జెక్టివ్, డిస్క్రిప్టివ్ టెస్ట్), స్క్రీనింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
**పరీక్షా విధానం:** రాతపరీక్షలో భాగంగా ఆబ్జెక్టివ్ టెస్ట్, డిస్క్రిప్టివ్ టెస్ట్ నిర్వహిస్తారు. ఆబ్జెక్టివ్ టెస్ట్ 120 ప్రశ్నలు – 120 మార్కులకు ఉంటుంది. దీనికి నెగెటివ్ మార్కింగ్ లేదు. డిస్క్రిప్టివ్ టెస్ట్‌ని 50 మార్కులకు నిర్వహిస్తారు. ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్, ఎస్సే రైటింగ్) నుంచి ప్రశ్నలు ఉంటాయి. దీనిలో అర్హత సాధించిన అభ్యర్థుల్ని ఇంటర్వ్యూకు ఎంపికచేస్తారు. ఆన్‌లైన్ రాతపరీక్ష, ఇంటర్వ్యూలో సాధించిన మెరిట్ మార్కుల ఆధారంగా తుది ఎంపిక జరుగుతుంది.
**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
**ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** 29.12.2021
**వెబ్‌సైట్:** sbi.co.in



సువార్తీకరణ

# అనుకూల సమయం




## సువార్తకు... మొదటి సం॥ విద్యార్థుల రక్షణకు...

- యం.గాలెయ్య

**రాత్రి 11 గంటలవుతుంది,**

తేజ, మంచం మీద పడుకున్నాడు కాని నిద్రపట్టలేదు. ఎప్పుడు లేని సంతోషం, బాధ, భయం, ఆందోళనలలో, అర్థం కాని ఆలోచనలో ఉన్నాడు. ఎంతో ఇష్టంగా తీసుకున్న కంప్యూటర్స్ బ్రాంచ్ కోసం, ఇంజనీరింగ్ కాలేజీలో అడుగు పెట్టబోతున్నాడు.

**తేజకి,**

ఇంటికి దూరంగా వెళ్తున్నాను... అంతా నా ఇష్టం అనే సంతోషం, అమ్మని, నాన్నని వదిలి పెట్టి హాస్టల్‌లో ఎలా ఉండాలి అనే బాధ, ర్యాగింగ్ ఉంటుందేమో అనే భయం, కాలేజి లైఫ్ ఎలా ఉంటుందో అనే ఆందోళన, ఎవరైనా తెలిసినవారు కాలేజీలో ఉంటే బాగుండు అనే ఆశ... ఇలా అన్ని కలగలసిన ఆలోచనలలో మెల్లగా నిద్రలోకి జారుకున్నాడు.

**మరుసటి రోజు**

తేజ, పేరెంట్స్‌తో కలిసి భీమవరంలోని ఇంజనీరింగ్ కాలేజీలో జాయిన్ అయ్యాడు. దానితో పాటు కాలేజీకి దగ్గరగా ఉన్న హాస్టల్‌లో కూడా జాయిన్ అయ్యాడు. ఆరోజు సాయంత్రానికి పేరెంట్స్ ఊరు వెళ్తామంటే ఒప్పుకోక, తనతో పాటే హాస్టల్‌లో ఉండమన్నాడు. వాళ్ళు ఉండిపోయారు.

కరోనా తెచ్చిన ఆలస్యం వలన, మరుసటి రోజే క్లాసులు ప్రారంభించారు. తేజ, అమ్మ, నాన్నతో కలిసి కాలేజీకి వెళ్ళాడు. చాలా మంది తనలాగే పేరెంట్స్‌తో క్లాసుకు వస్తున్నారు. చాలా చాలా జాగ్రత్తల నడుమ, నడక సాగిస్తున్నారు.

కాలేజి అంతా సందడిగాను, కోలాహలంగాను ఉంది. ఎక్కడ చూసిన కుర్ర కారుతో కళకళలాడుతూ ఉంది. భలే ఉంది కదా అని అనుకుంటూ, తన క్లాసు రూమ్ వైపు నడుస్తున్నారు. తనకు ఎదురవుతున్న అమ్మాయిలని చూసి కలరింగ్ బావుంది... అని అనుకుంటూనే, అమ్మ ప్రక్కనే ఉందని... తప్పు తప్పు అంటూ తనకు తానే చెప్పుకున్నాడు. ఎవరైనా తెలిసిన వారు కన్పిస్తే బావుండని అనుకుంటూనే క్లాసు రూమ్‌కు వెళ్ళిపోయాడు. అమ్మ, నాన్నకు బై బై చెప్పటం చాలా కష్టంగాను, బాధగాను అన్పించింది. తనకు కన్పించ కూడదని అమ్మ కన్నీళ్ళు తుడుచుకుంటుంది. అమ్మకు కన్పించ కుండ తేజ కన్నీళ్ళు ఆపుకున్నాడు.

తేజకి చాలా కష్టంగా పది రోజులు గడిచిపోయాయి. ర్యాగింగ్ తెలియకుండానే జరుగుతుంది. కొంతమంది ఎదురు తిరుతున్నారు. మరికొంత మంది ర్యాగింగ్ చేయించుకుంటున్నారు. చాలా భయంగా అన్పిస్తుంది, ఎవరు లేరనే ఒంటరి తనం, ఎంజాయ్ చెయ్యలేక పోతున్నాను అనే నిరాశ,

ఇంటికి వెళ్ళిపోదామన్నంతగా నలిగిపోసాగాడు. ఎవరైనా పిలిస్తే వణుకు వచ్చేస్తుంది. చాలా సార్లు బాత్ రూమ్‌కి వెళ్ళి వచ్చేవాడు. ఎవరైనా తెలిసిన సీనియర్స్ ఉంటే బాగుండు అనే ఆశ మరి ఎక్కువయ్యింది. ఇంతలో ఒక సీనియర్ వచ్చి ర్యాగింగ్ కోసం తనతో తీసుకెళ్ళాడు.

**ఒకరోజు సాయంత్రం,**

క్లాసు అయిపోయిన తర్వాత హాస్టల్‌కు వెళ్ళటానికి భయపడి, ఎవరికి కన్పించకుండా కాలేజీలోనే ఉండిపోయి, ఒక చెట్టు చాటున కూర్చున్నాడు. కాసేపటికి ఎవరో అతనివైపు రావడం అర్థమయ్యింది. మనసులో భయం మొదలయింది, అక్కడ నుండి వెళ్ళిపోవటానికి లేచి బయలు దేరబోతుంటే 'తమ్ముడు' అనే పిలుపుకి ఆగిపోయాడు. గత పది రోజుల నుండి అలాంటి పిలుపు విన్పించలేదు. అంత ఆప్యాయత కన్పించలేదు. వెను వెంటనే తమ్ముడూ, నీ పేరేమిటి? ఫస్ట్ ఇయరేనా? అని అడిగేసరికి... అవును సార్ అంటూ తేజ బదులిచ్చాడు. సార్ కానులే కాని 'అన్న' అని పిలువు అంటూ తేజ భుజం మీద చెయ్యి వేసి, తన పేరు 'అభిషేక్' అని, 'మెకానికల్ థర్డ్ ఇయర్' అని చెప్పి, తనతోపాటు కూర్చొని, మాట్లాడసాగాడు.

తేజ మనసులోని భయం, గుండెలోని గుబులు, ఎవరు లేరనే ఒంటరితనం అంతా పోయాయి. చాలా రిలాక్స్‌డ్‌గా అన్పించింది. ఒత్తిడి నుండి విడుదల పొందటం మొదటిసారి అనుభవంలోనికి వచ్చింది. చాలా సంతోషంతో, చాలా సేపటి తర్వాత వెళ్ళొస్తాను 'అన్నా' అంటూ తన నెంబరు ఇచ్చి, అభిషేక్ ఫోన్ నెంబరు తీసుకొని వెళ్ళాడు.

మరో 20 రోజులు పోయిన తర్వాత, ఒక గాస్పల్ మీటింగ్/క్రిస్మస్ మీటింగ్‌లో ముందు వరసలో తేజని చూసిన అభిషేక్ మనస్సులోనే దేవునికి వందనాలు చెప్పుకున్నాడు...

మనం చాలాసార్లు వ్యక్తులతో/విద్యార్థులతో మాట్లాడక వారిని కోల్పోతున్నాం, గెలవలేకపోతున్నాం. మనకి మనం గిరి గీసుకొని, అందులో నుండి చూడటం అలవాటయింది.

సాధారణంగా మనందరి నోట వచ్చే మొదటి మాట 'నేటి విద్యార్థులు ఫోన్‌కు అలవాటయ్యారు. చాలా కష్టంగా ఉంది. పలకరించినా మాట వినరు... మాట్లాడరు' అంటూ 'మా రోజులలో' అనే పాత చింతకాయ పచ్చడి మాటలకు పరిమితమైపోయాం.

ప్రపంచంలో పరిస్థితులు మారిపోయాయి, వ్యవస్థలు మారిపోయాయి, వ్యక్తులు మారిపోయారు. నిజమే కానీ ట్రెండ్ మారినా టెక్నాలజీ మారినా, టీచింగ్ విధానాలు మారినా విద్యార్థుల అంతరంగంలోని అవసరాలు మారలేదు, అంతరంగంలోని వెలితి మారదు, మారలేదు.

పాపం తెచ్చిన పర్యవసానాలు ప్రతి తరంలోను, ప్రతి ఒక్కరిని తరుముతూనే ఉన్నాయి, తాట తీస్తూనే ఉన్నాయి.

పైకి కన్పిస్తున్నంత సంతోషంగా విద్యార్థులు లేరనే సంగతి అర్థం కావాలి. అంతరంగం చాలాసార్లు భయం, ఒంటరితనం, అభద్రత, అపరాధభావన, నిరాశ, నిస్పృహ, డిప్రెషన్, ఆందోళన, అయోమయం... ఇలా గందరగోళానికి గురవుతూనే ఉంది.

విద్యార్థులు స్మార్ట్ ఫోన్‌లో సమయం గడుపుతున్నప్పటికీ, సంతోషం ముసుగులో వీటిగుండా పయనిస్తూనే ఉన్నారు.

**మరి ముఖ్యంగా,**

కాలేజీలోకి, మొదటి సంవత్సరం వచ్చేవారు ఇంకా ఎక్కువగా వీటి గుండా వెళ్తుంటారు. తెలియని సంతోషం, భయం, బాధ, ఆందోళన, అశలతో కాలేజిలో అడుగు పెడతారు. ఆప్యాయంగా, ప్రేమగా మాట్లాడే వారికోసం, ఎదురు చూస్తూనే ఉంటారు.

మన పలకరింపుకోసం, మన చేతి స్పర్శకోసం, మన సలహా కోసం, మన స్నేహం కోసం ఎదురు చూచేవారు మన కాలేజీలోనే ఉన్నారు. (ముఖ్యంగా మొదటి సం॥ విద్యార్థులు).

కలరింగ్ అంటూ కెరిర్‌ని పణంగా పెట్టేవారిని, సరదాలకోసం చెడు అలవాట్లతో స్నేహం చేసేవారిని, అశ్లీలతకు స్మార్ట్ ఫోన్ ద్వారా అమ్ముడు పోయేవారిని, సినిమా తారలను ఇమిటేట్ చేస్తూ... తమ సొంత ఉనికిని కోల్పోయే వారిని, అమ్మ, నాన్నలను మోసం చేస్తూ, ఇష్టానుసారంగా తిరగాలనుకునేవారిని మంచి మార్గంలో పెట్టడానికి ఇది మంచి తరుణం.

మొదటి సంవత్సరం విద్యార్థులను, మొదటి సంవత్సరంలోనే గెలవడమనేది మనం మొదటి లక్ష్యంగా పెట్టుకొని ప్రణాళికాబద్ధంగా అడుగులు ముందుకు వెయ్యాలి.

మొదటి సంవత్సరపు విద్యార్థులను క్రీస్తు కోసం గెలవడానికి అనుకూలమైన ఈ సమయాన్ని సరిగా వాడుకుదాం.

మొదటి సంవత్సరం విద్యార్థులను గెలుచుకోవడానికి కొన్ని ఆలోచనలు... మొదటగా నీవు/మనం క్రైస్తవులమని తెలవనివ్వండి

**1) అనుసరించాల్సినవి**

ఎ) పరిచయం పెంచుకో

వారిని పరిచయం చేసుకునే మనసు కావాలి, వారితో మాట్లాడాలి, వారిలో స్నేహం చెయ్యాలి. ఇందులో ముందుగా మనమే చొరవ తీసుకోవాలి.

బి) పరిస్థితులు కల్పించుకో

వారిలో కలిసి నడవటం, ఆడటం, సంతోషాన్ని పంచుకోవడం, వారి హాస్టల్‌కు/రూమ్స్‌కు వెళ్ళడం.

సి) ప్రాబ్లమ్ (సమస్య) ని అర్థం చేసుకో

వారు చాలా భయాలలో ఉంటారు, అప్పటికే చాలా చేదు అనుభవాలుంటాయి, అబ్బాయిలు అమ్మాయిల స్నేహం కోసం, అమ్మాయిలు అబ్బాయిల స్నేహం ఆశపడుతుంటారు, ఇంట్లో సమస్యలు, ఒంట్లో సమస్యలు, అంతరంగంలో సమస్యలు... ఇలా వారు ఎలాంటి వారు, సమస్యలు ఏమిటని అడిగి వారిని అర్థం చేసుకుందాము. వారిని విమర్శించకూడదు

డి) 'పంచుకో' నీ సాక్ష్యాన్ని

వారి సమస్య అర్థం చేసుకొన్న తర్వాత, అవసరం వచ్చినప్పుడు, అవకాశాలు వచ్చినప్పుడు వ్యక్తిగత సాక్ష్యాన్ని, సువార్తతో కలిపి పంచుకోవాలి. చాలా జాగ్రతగా మన సాక్ష్యాన్ని పంచుకోవాలి. వారి అభిప్రాయాలను గౌరవించాలి. ఏమాత్రం విమర్శ చెయ్యకూడదు.

ఇ) 'పరిష్కరించు' సందేహాలను

వారితో కొంత స్నేహం చేసిన తర్వాత, మనమేంటో వారికి అర్థమవుతుంది, వారేంటో మనకు అర్థమవుతుంది. వారికి ఉన్న సందేహాలను తీర్చుటకు దేవుని వాక్యమును,

గ్రాడ్యుయేట్స్‌ని, పుస్తకాలను వాడుకోవాలి. వారి సందేహాలను నివృత్తి చేయడానికి మన ప్రయత్నం ఖచ్చితంగా ఉండాలి, యదార్థంగా ఉండాలి.

ఎఫ్) ప్రభువుని పరిచయం చెయ్యి

వారికి ప్రభువును పరిచయం చేయుటకు చేసిన ప్రయత్నాలు ఆశాజనకంగా ఉంటే ఇంకా ఎక్కువగా చెప్పటానికి రాబోతున్న క్రిస్మస్ మీటింగ్స్‌కు/ గాస్పల్ మీటింగ్స్‌కు వారిని ఆహ్వానించవచ్చు. తర్వాత ప్రభువు జనన, మరణ, పునరుత్థానముల గురించి వారికి వివరించాలి..

జి) 'ప్రార్థన' చెయ్యి

వారి గురించి విధిగా ప్రార్థించాలి. మన గ్రాడ్యుయేట్స్‌కు వారి పేర్లు ఇచ్చి ప్రార్థించమని చెప్పాలి. ప్రార్థన ద్వారా వారిని ప్రభువుకి అప్పగించాలి.

హెచ్) 'ఫాలో అప్' చెయ్యి

వారు ప్రభువును అంగీకరించిన తర్వాత చక్కగా స్థిరపరచ బడునట్లు బైబిల్ స్టడీలకు, గ్రాడ్యుయేట్స్ దగ్గరికి, మీటింగ్స్‌కు, మనం వెళ్తున్న సంఘ సహవాసానికి తీసుకువెళ్ళాలి.

ఐ) ప్రభువులో స్థిరపరచు

ప్రార్థన చేసుకోవటం, వాక్యం చదువుకోవటం నేర్పించాలి. సరియైన బోధలందు, సిద్ధాంతాల యందు, విశ్వాసంలో, పరిశుద్ధతలో ఎదుగునట్లు మనం చొరవ తీసుకోవాలి.

జే) 'పరిచర్యకు' ప్రోత్సహించు

దేవుని కృపలో ఇయు పరిచర్య ఆవశ్యకతను, అవసరాలను తెలియచేస్తూ పరిచర్యలో పాల్గొనునట్లు ప్రోత్సహించాలి. వీటన్నంటికి మించి మనందరికి 'ప్రేమ కావాలి', రిస్క్ తీసుకునే మనస్సు కావాలి. "క్రీస్తు ప్రేమ మమ్ములను బలవంతము చేయుచున్నది" (2 కొరింథీ 5:14-15) అనే మాటలను, ఆయన మాదిరిని జ్ఞాపకం చేసుకుందాం.

నవ్వుతూ నరకానికి వెళ్తున్న విద్యార్థులను క్రీస్తు కోసం సంపాదించాటానికి శ్రమపడుదాం.

## 2. అనుసరించ లేకపోవడానికి కారణాలు

ఎ) సరియైన సిద్ధపాటు లేకపోవటం

ప్రార్థన, వాక్యధ్యానం, వ్యక్తిగత పరిశుద్ధత లేకుండా, దేవునితో సరియైన సహవాసం లేకుండా, సరియైన సిద్ధపాటు లేకుండా విద్యార్థులను గెలవడమనేది కష్టతరమైనది.

బి) స్నేహం లేకపోవడం

ఎవరికి సువార్త చెప్పాలని ఆలోచించి, ఆశపడుతున్నామో వారితో స్నేహం చెయ్యాలి. పరిచయం చేసుకొని, స్నేహాన్ని కొనసాగించాలి.

సి) సరిగా తెలియనివి చెప్పడం

మనకు సరిగా తెలియని శ్లోకాలు, ఫిలాసఫీ, మాటలు చెప్పడం. నిరూపించలేక, న్యాయం చేయలేక చేతులెత్తేయడం లాంటివి చెయ్యడం.

డి) సరియైన వ్యక్తులు కాకపోవడం

అబ్బాయిలు, అమ్మాయిలకు సువార్త చెప్పాలనుకోవడం, అమ్మాయిలు, అబ్బయిలకు సువార్త చెప్పాలనుకోవడం ఎన్నో అనర్థాలను కొనితెచ్చుకోవటానికి మూలం.

ఇ) చొరవ తీసుకోకపోవడం

సహజంగా మన దగ్గరికే వ్యక్తులు రావాలని చూస్తాం, కానీ మనమే చొరవ తీసుకోని వారి దగ్గరకి వెళ్ళాల్సిన అవసరం చాలా ఉంది.

ఎఫ్) సహనం లేకపోవటం

పరిచయమైన వారంలోపు మీటింగ్‌కు రావాలని, వచ్చి రక్షింపబడి, పరిచర్యలో కొనసాగాలనే ఆశ మంచిదే కాని, వాటికి సమయంపడుతుంది, దాని కోసం సహనంతో ఎదురు చూడాల్సిందే.

జి) సరికానివి మాట్లాడటం

చాలా సార్లు అనవసరమైన వాక్యాలు, వాగ్వాదాలు, చర్చలు మనల్ని వారికి దూరం చేస్తాయి. చాలా హుందాగా, దేవుని బిడ్డలం కాబట్టి అలానే ప్రవర్తించాలి. అలానే మాట్లాడాలి.

"అవర్ యాక్షన్స్ ఆర్ లౌడర్ థాన్ అవర్ లిప్స్' అనేది చాలా నిజమే. మన బ్రతుకులు వేసే కేకలలో మనం చెప్పే మాటలు వినిపించవు.

అందుకనే మన మాటలు, ప్రసంగాల కంటే మన జీవితం, జీవించే విధానాలు చాలా ప్రభావం చూపుతాయి..

## 3) అనుభవం

అది 1999. ఇంటినుండి దాదాపు 340 కి.మీ దూరం ప్రయాణం చేసి రాజమండ్రి జియమ్ఆర్ పాలిటెక్నిక్ కాలేజీలో అడుగుపెట్టిన తొలి దినాలు. అప్పటిలో ర్యాగింగ్ ముమ్మరంగా జరిగేది. దాదాపు 3 నెలలు చాలా ఎక్కువ ర్యాగింగ్ చేసేవారు. నేను ఇంటిలో ఒక్కడినే కొడుకుని. నలుగురు ఆడ పిల్లల మధ్యలో చాలా గారాబంగా పెరిగాను. అంతదూరం రావడం జీవితంలో మొదటిసారి. ర్యాగింగ్ కోసం జిల్లాలుగా వేరైపోయేవారు. ఏడవని రోజు లేదంటే అతిశయోక్తి కాదు.

చాలా సార్లు బాత్‌రూమ్‌కు వెళ్ళి ఏడ్చేవాడిని, అసలు ఉండాలని లేదు, అమ్మ గుర్తుకు వచ్చేది. చిన్న పాటి నరకాన్ని చూశాను. హాస్టల్‌లో 72 రూములు, 6 బ్లాక్‌లు ఉండేవి. ఉదయాన్నే లేచి ప్రతి రూమ్‌కు వెళ్ళి నమస్తే అన్న అంటూ కనిపించిన వారికందరికి సెల్యూట్ చేసి రావాలి. బిక్కు బిక్కుమంటూ భయం భయంగా గడుపుతున్న రోజులవి.

అనుకోకుండా ఒక రోజు నా భుజం మీద ఎంతో ఆప్యాయంగా ఒక చెయ్యి పడింది.

'తమ్ముడు' అంటూ సురేష్ అన్న నన్ను పట్టించుకున్నాడు. టెర్రస్ పైకి తీసుకువెళ్ళి ఎంతో ప్రేమగా మాట్లడేవాడు.

సురేష్ అన్న పేరు చెప్పి ర్యాగింగ్ తప్పించుకొని అన్నతో వెళ్ళేవాడిని. ఆ తర్వాత అభిషేక్ అన్న, సుబ్బరావు అన్న, కిషోర్ అన్న నన్ను దేవునిలో స్థిరపరచారు.

కేవలం మొదట్లో ర్యాగింగ్ తప్పించుకోవటానికి బైబిల్ స్టడీకి వెళ్ళేవాడిని, అన్నవాళ్ళు మమ్మల్ని రక్షించడానికి ర్యాగింగ్ నుండి తప్పించేవారు.

దేవుని ప్రేమ మహా కృపను బట్టి ఒక గాస్పల్ రీట్రీట్‌లో దేవుడు నన్ను రక్షించుకున్నాడు. ఈ రోజు వరకు దేవుడు తన పరిచర్యలో కొనసాగిస్తున్నాడు.

ఇలా అనుకుంటాను

ర్యాగింగ్ లేకపోతే రక్షింపబడేవాడిని కాదేమో,

ఆప్యాయంగా పలకరించిన అన్న లేకపోతే రక్షింప బడేవాడిని కాదేమో

ఇయు పరిచర్య లేకపోతే రక్షింపబడేవాడిని కాదేమో...

అయితే

దేవుడు వీటన్నింటిని, వారందరిని వాడుకొని నన్ను రక్షించుకున్నాడు... దేవునికే మహిమ కలుగును గాక!

చివరిగా

వర్షించకుండానే వెళ్ళిపోయిన మేఘంలా
జ్వలించకుండానే ఆరిపోయిన దీపంలా
మట్టిలో తలాంతులను పాతేసుకుని
నీలోని అగ్నిని ఆర్పేసుకొని
ఒక భుజాన్ని కూడా
ఆప్యాయంగా తట్టకుండా
ఒకరితో కూడా
నోరు తెరచి సువార్త చెప్పకుండా
ఈ కాలేజీ వదిలి వెళ్తావా?
నీ కాలేజీ వదిలి వెళ్తావా??
ఏదో ఒక శిల నీ చేతి స్పర్శ కోసం
ఎదురు చూస్తూనే ఉంటుంది.
కష్టాల వానలో తడుస్తూ
ఏదో ఒక హృదయం
నీ ఆసరా కోసం ఆశ పడి ఉంటుంది.
అశ్లీలతకై అమ్ముడుపోతున్న శవం
నీవు చెప్పే జీవం కోసం
నిరీక్షిస్తూనే ఉంటుంది.
చరిత్ర పుటలలో
నీ గురించి ఒక పేజీ కూడ నింపకుండా


కనీసం నీవు వచ్చి వెళ్ళిన జాడలేవి? అడుగుజాడలేవి లేకుండా... నీ కాలేజీ వదిలి వెళ్తావా?

**యం.గాలెయ్య,** భీమవరం ఎస్ఆర్కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు యు.ఇ.యస్.ఐ–ఏపీ సాహిత్య విభాగం సభ్యుడు

✦✦✦✦✦✦✦✦

# డిసెంబర్ '21 పజిల్

## 2 పేతురు (1- 3 అధ్యాయాలు)



**అడ్డం**

1. యేసు క్రీస్తు నీతిని బట్టి ఇది పొందిన వారికి ఈ పత్రిక వ్రాయబడింది.
3. దేవుని దినపు రాకడ కొరకు కనిపెట్టుచు, ఆశతో ఆపేక్షించుచు, పరిశుద్ధమైన ప్రవర్తనతోను మరి దేనితోను జాగ్రత్తగలవారై ఉండమని చెబుతున్నారు.
4. ప్రభువు తన వాగ్దానమును మార్చి ఆలస్యము చేయువాడు కాడు కాని అందరు మారుమనసు పొందవలెనని ఈ విధంగా ఉన్నాడు.
6. సొదమ గొమొఱ్ఱాలను భస్మం చేసి దేవుడు, అక్కడ ఈ వ్యక్తిని తప్పించెను.
7. లోకమాలిన్యములను తప్పించుకొనిన తర్వాత మరల వాటిలో చిక్కుబడి వాటిచేత జయింపబడిన యెడల వారి ----- మొదటి స్థితి కంటె మరి చెడ్డదగును.
9. నోరు లేని ఈ జంతువు మానవ స్వరముతో బిలాముతో మాట్లాడెను.
11. ప్రభువు దినమున, ఇవి మహాధ్వనితో గతించిపోవును. (కుడినుండి)
14. ఇవి వ్యర్థమైనవి. వాటిని పలుకుచూ, శరీరసంబంధమైన దురాశలు గలవారైయున్నారు అబద్ధ ప్రవక్తలు.
15. ఆయన దృష్టికి --------, నిందారహితులుగాను కనబడునట్లు జాగ్రతపడుడి.
16. పిలుపును, ఏర్పాటును నిశ్చియం చేసికొనుటకు మరి ఏమి చేయాలి. (కుడినుండి)

**నిలువు**

1. ఈ విధంగా నీతిమార్గమును తెలుసుకొని, తమకు అప్పగింపబడిన పరిశుద్ధమైన ఆజ్ఞ నుండి తొలిగిపోవుటకంటే ఆ మార్గము ఆ విధంగానే తెలియకుండుటయే వారికి మేలు.
2. దేవదూతలు పాపము చేసినప్పుడు దేవుడు వారిని పాతాళలోక మందలి కటిక చీకటిగల వీటిలోకి త్రోసెను.
5. ఇది మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు.
8. దేవుడు మనకు అమూల్యములును ----------- వాగ్దానములను అనుగ్రహించియున్నాడు.
10. అబద్ధ ప్రవక్తలకు ---- భద్రము చేయబడియున్నది. (కింద నుండి)
12. స్థిరమనస్సు విడిచి పడిపోకుండ ఏం చేయవలెను.
13. బిలాము దుర్నీతి వలన కలుగు దీనిని ప్రేమించెను.

**వినోద నాగిరెడ్డి,** ఫ్యాకల్టీ ఇన్ హిస్టరీ, తారా ప్రభుత్వ కళాశాల (ఎ), సంగారెడ్డి



(1861-1907)

# సత్యాన్వేషణలో ఒక సనాతన భారతీయ గురువు

- రూత్ వినయ్

**భా**రతీయ క్రైస్తవ వేదాంతానికి మార్గదర్శకుడిగా బ్రహ్మబంధబ్ ఉపాధ్యాయ పరిగణించబడతాడు. అతను స్వామి వివేకానంద సహ విద్యార్థి మరియు రవీంద్రనాథ్ ఠాగూర్, కేశుబ్ చంద్ర సేన్‌లకు ఎంతో సన్నిహితుడు. అతడు జాతీయవాద దేశభక్తుడు. యేసుక్రీస్తును ప్రభువుగా ప్రకటించే వేదాంత ప్రశ్నలకు అతడు ఇచ్చిన సమాధానాలు భారత దేశంలో క్రీస్తు రాజ్యవ్యాప్తికి ఎంతో సహకరిస్తాయి. జర్నలిస్టుగా హైందవ క్రైస్తవ్యంపై ఆయన చేసిన అనేక ప్రచురణలపై నేటికీ పరిశోధనలు జరుగుతున్నాయి.

## బాల్యం మరియు విద్యాభ్యాసం

బ్రహ్మబంధబ్ ఉపాధ్యాయ కులిన్ బ్రాహ్మణ కుటుంబంలో భవానీ చరణ్ బందోపాధ్యాయగా జన్మించాడు. అతని తండ్రి, దేబీ చరణ్ బందోపాధ్యాయ బ్రిటిష్ పాలనలో పోలీసు అధికారి. దేబీచరణ్‌కి ముగ్గురు కొడుకులు. పెద్దవాడు కలకత్తాలో డాక్టర్ అయిన హరి చరణ్, రెండవవాడు ప్లీడర్‌గా ప్రాక్టీస్ చేసిన పార్వతి చరణ్, మూడవవాడు భవానీ చరణ్. అతను అవిభక్త బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలోని ఖన్యాన్ గ్రామంలో (ప్రస్తుతం పశ్చిమ బెంగాల్‌లో) జన్మించాడు. భవాని చరణ్ కేవలం ఒక సంవత్సరం వయసులో తన తల్లి రాధా కుమారిని కోల్పోయాడు, అనాథ అయిన అతడు తన అమ్మమ్మ చక్రమోని వద్ద చదువుకున్నాడు. తన మేనమామ కాలిచరణ్ బెనర్జీ ప్రొటెస్టంట్ సంఘానికి చెందిన పరిచర్యలో ఉండేవారు. పదమూడు సంవత్సరాల వయస్సు వరకు అతను హుగ్లీ స్కూల్‌లో, తర్వాత కలకత్తా మెట్రోపాలిటన్ కాలేజీలో చదువుకున్నాడు. అతను విద్యలో మరియు క్రీడలలో ఎంతో రాణించాడు మరియు భట్పూర్ పాఠశాలలో సంస్కృతం అభ్యసించాడు. జనరల్ అసెంబ్లీ ఇన్‌స్టిట్యూషన్‌లో(ప్రస్తుతం కలకత్తాలోని స్కాటిష్ చర్చి కాలేజ్), 1880లలో, అతను నరేంద్రనాథ్ దత్తాతో ఒకే తరగతిలో ఉన్నాడు, ఆ తర్వాతి కాలంలో నరేంద్రనాథ్ దత్తా, స్వామి వివేకానందగా మారాడు. అతను రవీంద్రనాథ్ ఠాగూర్‌కి స్నేహితుడు. భవానీ చరణ్ హిందూ బ్రాహ్మణ కుటుంబం నుండి వచ్చినందున, 13 ఏళ్ళ వయసులో అతను బ్రాహ్మణ బాలుడి వయస్సు వచ్చినందుకు గుర్తుగా అవసరమైన పవిత్రమైన దారాన్ని ఉపనయనం చేశాడు.

అతని కుటుంబం బెంగాలీ భద్రలోక్ కమ్యూనిటీలో భాగం. ఇందులో ఉన్నత మరియు మధ్యతరగతి భారతీయులు మరియు ఆంగ్లో-ఇండియన్లు ఉండేవారు, వీరు గొప్ప సంపద మరియు గౌరవ సంప్రదాయాలు కలిగినవారు.

వీరు విద్యా విప్లవానికి మద్దతునిస్తూ, భారతీయ సివిల్ సర్వీస్‌లో చేరునట్లు అనేకమందిని ప్రోత్సహించారు.

### ఆధ్యాత్మిక జీవితం పట్ల ఆకర్షణ

అతను కళాశాలలో ఉన్నప్పుడు, కేశుబ్ చంద్ర సేన్ మరియు రవీంద్రనాథ్ ఠాగూర్ తండ్రి దేవేంద్రనాథ్ ఠాగూర్ ప్రభావంతో బ్రహ్మసమాజం వైపు మొగ్గు చూపాడు. 1881లో బ్రహ్మసమాజం స్వీకరించి బోధకుడయ్యాడు. అతను సింధ్ ప్రావిన్స్‌లోని హైదరాబాద్ పట్టణానికి (ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉంది) బ్రహ్మో పాఠశాలలో ఉపాధ్యాయునిగా వెళ్ళాడు.

1884వ సంవత్సరంలో కేశుబ్ చంద్ర సేన్ మరణించినప్పుడు, భవానీ చరణ్ తిరిగి వచ్చి మెల్లగా క్రైస్తవ్యం వైపు మొగ్గు చూపాడు. ఫిబ్రవరి 1891న అతను బిషప్ కాలేజీకి చెందిన రెవరెండ్ హీటన్ అనే ఒక ఆంగ్లికన్ మతాధికారి చే కాథలిక్ చర్చి ఆఫ్ కరాచీలో బాప్తీస్మము పొందాడు. ఇది అతని జీవితంలో వేదాంతపరమైన నమ్మకాలు మరియు సిద్ధాంతాలను అన్వేషించడంలో ఒక అద్భుతమైన ప్రయాణం. ఈ దశలో అతను పెద్ద సంఖ్యలో విద్యావంతులైన బెంగాలీ హిందూ యువకులను క్రైస్తవ మతంలోకి మార్చడానికి ఆకర్షించడంలో విజయం సాధించాడు.

1894లో భవానీ చరణ్, బ్రహ్మబంధబ్ ఉపాధ్యాయ అనే పేరును స్వీకరించి తనను తాను క్రైస్తవ సన్యాసిగా ప్రకటించుకున్నాడు. భవానీ చరణ్ యొక్క బాప్టిజం పేరు థియోఫిలస్ అనే గ్రీకు పేరు నుండి తీసుకోబడింది, దీని అర్థం "దేవుని స్నేహితుడు", "ఉపాధ్యాయ" అంటే ఉపాధ్యాయుడు అని అర్థం.

జనవరి 1894లో, బ్రహ్మబంధబ్ కరాచీలో 'సోఫియా' పత్రికను ప్రచురించడం ప్రారంభించారు. అతడు తన స్థావరాన్ని సెంట్రల్ ప్రావిన్స్‌లోని (ప్రస్తుతం మధ్యప్రదేశ్) జబల్‌పూర్‌కు వచ్చి ఒక క్రైస్తవ ఆశ్రమాన్ని స్థాపించాడు. అతను కాంకర్డ్ క్లబ్‌ను కూడా ప్రారంభించాడు మరియు 'కాంకర్డ్' అనే మతపరమైన పత్రికను ప్రారంభించాడు. 1900లో అతను తన స్థావరాన్ని కలకత్తాకు మార్చినప్పుడు, బ్రహ్మబంధబ్ కలకత్తాలోని బీడన్ స్ట్రీట్‌లో అద్దె ఇంట్లో నివసించాడు. అక్కడ అతను తన వారపత్రిక "సోఫియా"ని నిర్వహించడానికి తన కార్యాలయాన్ని స్థాపించాడు. అతను కాథలిక్ చర్చి మరియు దాని వ్యక్తీకరణలను సమర్థించే కథనాల శ్రేణిని విస్తృతంగా ప్రచురించాడు.

### క్రీస్తు శిష్యునిగా ప్రయాణం

బ్రహ్మబంధబ్ తనను తాను హిందూ కాథలిక్‌గా పిలుచుకునేవాడు. కాషాయ వస్త్రాలు ధరించి, చెప్పులు లేకుండా నడిచేవాడు. మరియు మెడలో నలుపు తాడును ధరించేవాడు. 1898లో అతను "మనం హిందువులా?" అనే శీర్షికతో ఒక వ్యాసంలో ఈ విధంగా రాశాడు– "పుట్టుకతో మనం హిందువులం మరియు మరణించే వరకు హిందువులముగానే ఉంటాము. ఆత్మలో మనం కాథలిక్కులం. మేము హిందూ కాథలిక్కులం."

బ్రహ్మబంధబ్ భారతీయ జీవనానికి సంబంధించిన అభివ్యక్తీకరణతో స్వదేశీ చర్చిని ప్రోత్సహించాడు. ఆశ్రమంలో సన్యాసి జీవన విధానాన్ని ప్రచారం చేసిన మొదటి క్రైస్తవులలో ఒకరిగా గుర్తించబడ్డాడు. బ్రహ్మబంధబ్ 1902–1903 సంవత్సరంలో ఇంగ్లాండ్ మరియు యూరప్‌లలో పర్యటించాడు. కలకత్తా ఆర్చ్ బిషప్ అతని గురించి ఈవిధంగా ప్రకటించాడు: "ఈ ప్రకటన ద్వారా మేము కలకత్తా బ్రాహ్మణుడైన బ్రహ్మబంధబ్ (థియోఫిలస్) ఉపాధ్యాయ్‌ను మంచి నైతికత కలిగిన కాథలిక్‌గా ప్రకటిస్తున్నాము, అతని స్వదేశీయులకు క్రీస్తును పరిచయం చేయాలనే అత్యుత్సాహంతో ఉన్నాడు."

క్రైస్తవ విశ్వాసం నిజమైనది మరియు తప్పనిసరిగా నెరవేర్చాలి మరియు హిందూమతంలోని మంచిని నాశనం చేయకూడదు. పురాతన గ్రీస్ వలె హిందూ ఆలోచనలో మానవ తత్వశాస్త్రం లేదా దేవుని అదృశ్య విషయాలపై అంతర్దృష్టి దానిని అత్యున్నత స్థాయికి చేర్చిందని అతను భావించేవాడు.

అతని ఆలోచనల ప్రకారం హిందూ సత్యాలు పరమాత్మ యొక్క విశిష్టత, ఆధ్యాత్మికం, సర్వవ్యాప్తి, సర్వజ్ఞుడు, సర్వశక్తి, నాశనమైన స్వభావం గూర్చి తెలియజేస్తాయి. క్రీస్తు, త్రిత్వం, ప్రాయశ్చిత్తం మరియు పునరుత్థానం యొక్క సిద్ధాంతాలు హేతుబద్ధమైన పరిధికి మించిన అతీంద్రియ సత్యాలుగా వర్గీకరించబడ్డాయి.

ఒకానొక సమయంలో, క్రీస్తును సమర్థించాలా లేదా కృష్ణుడిని సమర్థించాలా మరియు హిందువులకు అసంతృప్తిని కలిగించాలా, మరియు తన క్రైస్తవ నిబద్ధతను తొలగించాలా అనే సందిగ్ధంలో పడ్డాడు.

కృష్ణుడు హిందుత్వానికి సజీవ మూలం మరియు చారిత్రాత్మకమని సూచించాడు మరియు కృష్ణుడిపై లేవనెత్తిన నైతిక అభ్యంతరాలు లేఖన విరుద్ధమైన పనులపై ఆధారపడి ఉంటాయి. కృష్ణ అవతారం నిజమైన మానవ వ్యక్తిత్వం కలిగిన నిజమైన మానవుడు, అయితే యేసు వ్యక్తిత్వం దేవుని కుమారుడిది.

అతడు సత్– సిత్–ఆనందను తండ్రి, కుమారుడు మరియు పవిత్రాత్మలను తెలియజేసే త్రిత్వ సిద్ధాంతాన్ని బోధించేవాడు. ఉపాధ్యాయ్ రచించిన త్రికరణ స్తోత్రం (శ్లోకం), వందే సచ్చిదానంద, 'పరిశుద్ధ త్రిత్వానికి వందనం' కూడా స్వరపరిచారు, ఇది భారతదేశం అంతటా అనేక భాషలలో నేటికీ విస్తృతంగా పాడబడుచున్నది.

### సామాజిక కార్యకలాపాలపై ఆసక్తి

బ్రహ్మబంధబ్ బ్రహ్మసమాజ్‌లో ఉన్నప్పుడు, అతను

1888లో సింధ్‌లో బాలుర పాఠశాలను ప్రారంభించాడు. అతను యూనియన్ అకాడమీలో కొంతకాలం బోధించాడు, ఇది 1887లో సిమ్లాలో "బెంగాలీ బాయ్స్ హైస్కూల్" గా స్థాపించబడింది. సర్ నృపేంద్ర నాథ్ సిర్కార్. అతను నాగేంద్రనాథ్ గుప్తా (1861-1940)తో కలిసి ది ట్వంటీయత్ సెంచరీ అనే నెలవారీ పత్రికను తీసుకువచ్చాడు.

బ్రహ్మబంధబ్ మరియు అతని శిష్యుడు అనిమానంద 1901లో కలకత్తాలో పాఠశాలను ప్రారంభించారు. సమాజంలోని ఉన్నత వర్గాలకు ఆధునిక విద్యతో పాటు జీవితం యొక్క వేద మరియు వేదాంతిక ఆలోచనలను బోధించడం మరియు ప్రచారం చేయడం ఈ పాఠశాల లక్ష్యం. రవీంద్రనాథ్ ఠాగోర్ పాత భారతీయ ఆదర్శ బోధనా శాస్త్రాన్ని పునరుద్ధరించాలనే ఈ ఆలోచనకు చాలా ఆకర్షితుడయ్యాడు మరియు వారి పాఠశాలను తన తండ్రి ఎస్టేట్‌లోని శాంతినికేతన్‌కు మార్చమని వారిని ప్రతిపాదించాడు. ఈ విధంగా శాంతినికేతన్‌లో ఠాగూర్ పాఠశాల ఏర్పడింది, ఇది తరువాత విశ్వ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. 1902లో బ్రహ్మబంధబ్ మరియు అనిమానంద శాంతినికేతన్‌ను విడిచిపెట్టారు.

1902 నుండి 1903 వరకు బ్రహ్మబంధబ్ యూరప్‌లో పర్యటించాడు. అతను ఆక్స్‌ఫర్డ్ మరియు కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయాలలో ఉపన్యాసాలు ఇచ్చాడు. అతను తిరిగి వచ్చినప్పుడు, రాజకీయ కార్యకలాపాలకు బెంగాల్ కేంద్రంగా మారడం చూశాడు మరియు అతను కూడా రాజకీయాలలోకి ప్రవేశించాడు. భారతదేశం క్యాథలిక్‌గా మారాలంటే ముందు దేశానికి రాజకీయంగా స్వేచ్ఛ ఉండాలనే నిర్ణయానికి వచ్చాడు. అతని జర్నల్ "సోఫియా" త్వరలోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదంపై బలమైన విమర్శగా మారింది.

## స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనుట

అతడు స్వాతంత్ర్యం కోసం భారత జాతీయవాద ఉద్యమం వైపు మొగ్గు చూపాడు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. అతని జీవితచరిత్రను రచించిన రచయిత జూలియస్ లిప్నర్, బ్రహ్మబంధబ్ "పంతొమ్మిదవ శతాబ్దపు మొదటి అర్ధభాగం నుండి ఆవిర్భవించిన కొత్త భారతదేశాన్ని రూపొందించడంలో గణనీయమైన కృషి చేసాడు" అని చెప్పాడు. అతను కవి రవీంద్రనాథ్ ఠాగూర్ మరియు వివేకానంద సమకాలీనుడు మరియు స్నేహితుడు. లిప్నర్ ప్రకారం, "వివేకానంద త్యాగ జ్వాల లేదా విప్లవాన్ని వెలిగించాడు, బ్రహ్మబంధబ్ దానికి ఆజ్యం పోశాడు, త్యాగాన్ని కాపాడాడు మరియు ప్రోత్సహించాడు."

బ్రహ్మబంధబ్ ఉపాధ్యాయ్ తన జీవితపు చివరి రోజు వరకు 'సంధ్య' అనే పత్రికకు సంపాదకుడిగా వ్యవహరించారు. 1905లో బెంగాల్ విభజన ఉద్యమం తర్వాత, జాతీయవాద భావజాలాలు ఊపందుకున్నాయి మరియు సంధ్యతో సహా వాటిని ప్రచారం చేయడంలో అనేక ప్రచురణలు చురుకైన పాత్ర పోషించాయి. ఆయన రచనలు ఆనాటి ప్రముఖులను ఎందరినో క్రీస్తు సత్య సువార్తతో సంధించాయనడంలో సందేహం లేదు.

1907 సెప్టెంబరు 10న, బ్రహ్మబంధబ్‌ను దేశద్రోహ నేరం కింద అరెస్టు చేసి విచారించారు. అతని కథనాలు ఉద్వేగభరితమైనవిగా గుర్తించబడ్డాయి. బ్రహ్మబంధబ్ కోర్టులో వాదించడానికి నిరాకరించాడు. విచారణ సమయంలో బ్రహ్మబంధబ్ తీవ్రమైన కడుపు నొప్పితో అస్వస్థతకు గురై కలకత్తాలోని క్యాంప్‌బెల్ ఆసుపత్రిలో చేర్చబడ్డాడు. అతను హెర్నియా ఆపరేషన్ చేయించుకున్నాడు కానీ తన బాధలను అధిగమించలేక 46 సంవత్సరాల వయస్సులో అనిశ్చిత పరిస్థితిలో 27 అక్టోబర్ 1907న మరణానికి గురయ్యాడు.

## ముగింపు

1907 ఆగస్టులో అతని మరణానికి రెండు నెలల ముందు విదేశీయులతో సహవాసం చేయడం వంటి సామాజిక అతిక్రమణలకు పాల్పడినందుకు బహిరంగంగా ప్రాయశ్చిత్త(''పాపాలకు'' ప్రాయశ్చిత్తం) వేడుకను నిర్వహించాలని నిర్ణయించుకున్నాడు. వేడుక ముగింపుగా హిందూ సమాజంలోకి అతడు అధికారికంగా పునఃప్రవేశం పొందాడు.

బ్రహ్మబంధబ్ జీవితం ద్వారా నేటి యేసు యొక్క హైందవ శిష్యులు నేర్చుకోవలసినది చాలా ఉంది. తాత్వికమైన మరియు మేథో దృష్టితో కాకుండా వినయపూర్వకంగా బైబిల్ సమగ్రంగా చదవడం మరియు సున్నితంగా సిద్ధాంతపరమైన విషయాలు గ్రహించడం ప్రాముఖ్యమైనవి. తన జీవితంలో బ్రహ్మబంధబ్‌కు ఇది ప్రధానాంశంగా ఉండి ఉంటే అతను భారతీయ హైందవ క్రైస్తవులకు ఇంకా చాలా ఉపయోగ కరమైన రచనలను అదించగలిగి యుండేవాడు. ఏదీ ఏమైనప్పటికీ సత్య సువార్తకు మన జీవితాలను సంపూర్ణంగా అప్పగించుకొంటే తప్ప ఇతరులకు మరింత స్ఫూర్తిని అందించడమే కాకుండా కడవరకు యేసు క్రీస్తుకు సాక్షులంగా ఉండగలం.

**(జూలియస్ లిప్నర్‌చే 1999లో రచింపబడిన బ్రహ్మబంధబ్ ఉపాధ్యాయ్: ది లైఫ్ అండ్ థాట్ ఆఫ్ ఎ రివల్యూషనరీ మరియు తిమోతీ టెన్నెంట్ విశ్లేషణ, "బిల్డింగ్ క్రిస్టియానిటీ ఆన్ ఇండియన్ ఫౌండేషన్స్: ది లెగసీ ఆఫ్ బ్రహ్మబంధబ్ ఉపాధ్యాయ్" అనే పుస్తకాలు ఉపాధ్యాయ్ యొక్క జీవిత విశేషాలను మరియు రచనలను తెలిసికొనుటలో సహకరిస్తాయి.)**

**రూత్ వినయ్,** గ్రాడ్యుయేట్, కూకట్‌పల్లి

కథానిక



# క్రిస్మస్ సంతోషం

– సి. హెచ్. శ్యామలా రాణి

ఈసారి క్రిస్మస్ ఎలాగైనా ఇంటికి వెళ్ళాలి అని గట్టి నిర్ణయమే తీసుకున్నాను. ఎటూ డిసెంబర్ 24, 25 తేదీల్లో కాలేజీకి సెలవులిచ్చారు. దానికి 22, 23 తేదీలను కలిపి ఇంకో రెండు రోజులు సెలవు తీసుకొని ఇంటికి వెళ్ళాలని పక్కగా ప్లాన్ చేసుకొన్నా. మొదట రఫ్‌గా ప్లాను డిజైన్ చేసింది అమ్మనే. దానికి నేను మెరుగులు దిద్దా. అరే! చిన్ను నాన్న నువ్వు లేకపోతే, పండుగ పండుగలానే ఉండదు రా! అంది ప్రేమగా అమ్మ. పండక్కి తప్పకుండా వెళ్ళాలని గ్రాడ్యుయేట్ అన్నవాళ్ళతో కూడా చెప్పేశా.

ఎట్టకేలకు నేను ఊరెల్లాల్సిన రోజు రానే వచ్చింది. రాత్రంత ప్రయాణం చేయాల్సింది ఉంది కాబట్టి చాలా జాగ్రత్తలే చెప్పారు అమ్మనాన్న. స్వెటర్, మంకీక్యాప్, మాస్క్, దానిపై పెద్ద దుప్పటిలాంటి శాలువా ఇవన్నీ లేకుండా బస్ ఎక్కద్దని ఒకటే గొడవ. వీటిలో ఏది తక్కువ చేసినా అమ్మ ఊరుకోదు. ఇబ్బందిగా అన్పించినా స్వెటర్, మాస్క్, మంకీ క్యాప్ వేసుకొని చేతిలో శాలువ చిన్న బ్యాగుతో బస్సెక్కా.

దొరికిందే ఛాన్స్ అని కొందరు తెగ నిద్ర పోతున్నారు. అసలు మళ్ళీ ఈ ఛాన్స్ దొరకదేమో అని మరికొందరు దుప్పట్లో నుండి గుడ్లు అప్పగించి టివిలో సినిమా చూస్తున్నారు. బస్సు ఎక్కడ ఆగింది, ఎందుకు ఆగింది అని పట్టించుకొనే స్థితిలో ఎవరూ లేరు. నా సీటు నెంబరు చూసుకొని వెళ్ళి సర్దుకొని కూర్చున్నా. కదులుతున్న బస్‌తో పాటు నా ఆలోచనలు కూడా కదులుతున్నాయి.

చిన్నప్పటి క్రిస్మస్ పండుగ గుర్తొచ్చింది. ఇంటిని, చర్చిని డెకరేట్ చేయడం, ఇంటి మీద స్టార్ కట్టడం, క్రిస్మస్ ట్రీని అలంకరించడం... ట్వంటీ ఫోర్త్ నైట్ అంతా మేల్కొని! కొంతసమయం చర్చిలో గడిపి తరువాత తెల్లవారుజామున వచ్చే క్యారల్స్ వాళ్ళ కోసం ఎదురు చూడ్డం, ఎవరు చివరవరకూ నిద్రపోకుండా మేల్కొని క్యారల్స్ వాళ్ళని రిసీవ్ చేసుకొంటారో వాళ్ళే 'హీరో'. అప్పటి వరకు ఎదురు చూసి నిద్ర ఆపుకోలేక తీరా క్యారల్స్ వాళ్ళు వచ్చేముందు నిద్రపోవడం, అమ్మనాన్న ఎంత లేపినా లేవకపోవడం గుర్తొచ్చి చిన్నగా నవ్వుకున్నా. ఇప్పటి వరకు మేల్కొని ఉన్నాడండి పాస్టర్ గారు అని అమ్మ పాస్టరు గారికి చెప్పడం లీలగా విన్పించేది. అంతం

వరకు ఎదురు చూసి తీరా యేసయ్య రాకడలో ఎత్తబడకుండా మిస్సయినట్లు ఉండండీ వీడి పరిస్థితి అనేది అమ్మ. అమ్మ నవ్వుతూనే అన్నా, ఆ మాటలు నాలో గుబులు రేపి భయాన్ని కల్గించేది. అస్సలు విడవబడకూడదు. యేసయ్యతో పాటు వెళ్ళిపోవాలి అనుకునే దాన్ని దృఢంగా. అసలు యేసు క్రీస్తు ఈ లోకంలో రక్షకుడిగా పుట్టకపోయి ఉంటే ఈ క్రిస్మస్ ఉండేది కాదు కదా! అనుకుంటూ, ఆలోచిస్తూ నిద్రలోకి జారుకున్నా.

బస్సు దిగి ఇంటికి వెళ్ళాను. ఏ అలంకారాలు లేవు. ఏ సంతోషం లేదు. అమ్మ నాన్న మామూలుగానే పలకరించారు. చర్చి దగ్గరకు వెళ్ళాను. అక్కడ చర్చి ఉన్నట్టు దాఖలాలే లేవు. అక్కడ నుండి తిరిగి వచ్చి నా గదిలోకి వెళ్తే క్రీస్తుకు సంబంధించిన పుస్తకాలే లేవు. పక్కనే ఉన్న బైబిలు తెరిచాను. మలాకీయే ఆఖరి పుస్తకం. పక్కింటి అంకుల్ బాగలేక చనిపోయారట. భూస్థాపనకు అమ్మ నాన్న వెళ్తుంటే నేను కూడ వెళ్ళాను. అక్కడ ఆదరణ మాటలు, పాటలు లేవు, పునరుత్థానపు ప్రసక్తే లేదు. మంటికి మన్ను, బూడిదకు బూడిద. ఇదే ఆఖరి చూపు చూసుకొండి అన్నాడు ఓ పెద్దాయన. చాలా బాధ కలిగింది. రేపు అమ్మా నాన్న, నా పరిస్థితి ఇదే కదా! అనుకున్నా. చేసిన తప్పులను కడుక్కోవడానికి ఆధారమే లేదు. పశ్చాత్తాపం, నిరీక్షణ వంటివి ఎక్కడా, ఎవరిలోనూ కన్పించడం లేదు. పాప భీతి ఉన్న వాళ్ళు చేసిన పాపాలకు ఏదో జంతువులను బలి ఇచ్చి చేతులు తుడిచేసు కుంటుంటే, అది కూడా ఇవ్వలేని పేదవారు భయం లేకుండా బతుకుతున్నారు.

అమ్మో! ఏంటి ఈ పరిస్థితులు. ఇవన్నీ చూస్తుంటే గుండె వేగంగా కొట్టుకొంటూ, చెమటలు పట్టేశాయి. చెప్పలేనంతగా దిగులు, నిరాశ ఒక్కసారిగా కూలి నా మీద పడినంత ఫీలింగ్ కలిగింది.

పెద్ద కుదుపుతో బస్సు ఆగింది. అంత చలిలోనూ పట్టిన చెమటను తుడుచుకుంటూ, కళ్ళు తెరిచి చూశా! ఊరు వచ్చేసింది. దూరంగా చర్చి అలంకరణతో మెరిసిపోతూవుంది.

**రక్షకుడుదయించినాడట**
**మనకొరకు బరమ రక్షకుండుదయించి నాడట**
**దావీదు వంశమందు ధన్యుడు జన్మించినాడు**
**దేవుడగు యెహోవ మన దిక్కు దేరి చూచినాడు**

అని క్యారల్స్ వాళ్ళు పాడుకుంటూ వెళ్తుంటే జరిగిందంతా కలే. యేసు ఈ లోకంలో పుట్టాడు. నా కోసమే ఈ లోకానికి దిగి వచ్చాడు. నన్ను వెతుక్కొంటూ వచ్చాడు. నా పాప శిక్షను తనపైన వేసుకొని నా పాపాలకు బలయ్యాడు. తిరిగి మూడవనాడు మృత్యుంజయుడైనాడు. ఆ పునరుత్థాన శక్తిని నాలో నింపాడు. తన రాజ్యపు వారసునిగా చేశాడు. నిత్య జీవాన్ని ఇచ్చాడు అని ప్రశాంతంగా గుండె నిండా గాలి పీల్చుకొని చాలా నిర్భయంగా, నిరీక్షణతో ఆయన పట్ల మరింత విశ్వాసంతో బస్సు దిగి


**చింత లేదిక యేసు పుట్టెను, వింతగను బెత్లేహేమందున**
**చెంత జేరను రండి సర్వ జనంగమా –**
**సంతసమొందుమా**
**పాపమెల్లను పరిహరింపను – పరమ**
**రక్షకుడవతరించెను**
**దాపు జేరిన వారికిడు గడు భాగ్యము – మోక్షభాగ్యము**

అంటూ పాడుకొంటూ వెళ్తున్న క్యారల్స్ వాళ్ళతో గొంతు కలిపి సంతోషంగా హుషారుగా పాడుతూ 'ఐయామ్ సో బ్లెస్డ్ బై ద బర్త్ ఆఫ్ జీసస్' అనుకున్న మనస్ఫూర్తిగా…

**సి. హెచ్. శ్యామలా రాణి, టీచర్ మరియు ఎ.జి. జోన్‌లో గ్రాడ్యుయేట్**

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

## Nalgonda District Level Girls Meet - 2021 — Report



Theme: Dazzling Daughter - 1John 1:7
Topics :1. Self Discipline in Spiritual, Studies and Life Style.
2. Personal Holiness
Speakers:
Sis. Matha Moses, Hyderabad.
Sis. Annie Samuel, Warangal.
Praise God for
1. Successfully completion of the Girls' meet
2. 67 members participated in the zoom meeting
3. Students and Graduates were encouraged and strengthened in the Lord
4. The program was quite beneficial to everyone

**- Rani, District Girls Incharge**

# TREASURER'S REPORT

## కోశాధికారి కలం నుండి.....

ప్రియమైన యుఇయస్ఐ-టియస్ కుటుంబ సభ్యులకు ప్రభు క్రీస్తు నామంలో శుభములు. డిసెంబర్ మాసంలో అడుగుపెట్టినాం. యేసు క్రీస్తు ప్రభువు జననం, అయన దాసునిగా తగ్గించుకొని మన కోసం, మనతో ఉండడం కోసం ఇమ్మానుయేలుగా ఈ లోకానికి వచ్చిన విషయం తప్పక ధ్యానిస్తాం. "వారు (తూర్పు దేశపు జ్ఞానులు) ఆ నక్షత్రమును చూచి, అత్యానందభరితులై యింటిలోనికి వచ్చి, తల్లియైన మరియను ఆ శిశువును చూచి, సాగిలపడి, ఆయనను పూజించి, తమ పెట్టెలు విప్పి, బంగారమును సాంబ్రాణిని బోళమును కానుకలుగా ఆయనకు సమర్పించిరి" (మత్తయి 2:10-11). ఇంతకీ ఈ జ్ఞానులు ఎవరు? వీరు పురాతన బబులోను దగ్గర ఉన్న పార్థియలో చాలా ఉన్నతమైన స్థితిలో ఉన్నవారని కొందరు చెబుతారు. ఈ నక్షత్రం 'మెస్సయ్యా'ను సూచిస్తోందని వీరు ఎలా గ్రహించారు? 1. వీరు ఉన్న ప్రదేశంలో పాత నిభందన తెలిసిన యూదులు నుండి మెస్సయ్యా గురించిన ప్రవచన మాటలు విని ఉండవచ్చు. 2. వీరు ప్రపంచములోని పురాతన ప్రతులు చదివే తూర్పు దేశపు నక్షత్ర శాస్త్రజ్ఞులు అయ్యుండొచ్చు 3. దేవుని దగ్గర నుండి ప్రత్యేకమైన సందేశం వచ్చి ఉండవచ్చు. అయితే వేరు వేరు ప్రాంతముల నుండి వచ్చి ప్రభువు ముందు సాగిలపడి నమస్కరించిన వీరు, సమస్త మానవాళిని సూచిస్తున్నారని కొంతమంది పండితులు చెప్తారు. చాలా దూర ప్రాంతం నుండి వచ్చిన వీరు క్రీస్తును మెస్సయ్యాగా గుర్తించారు కానీ, యూదులు క్రీస్తును మెస్సయ్యాగా గుర్తించలేదు. చాల దూర ప్రాంతం నుండి ప్రయాణించి మెస్సయ్యాను చూచిన వెంటనే అత్యానందభరితులై, కానుకలు సమర్పించిరి. ఎక్కువ శాతం మంది దేవుడు నాకేమి ఇస్తాడని ఆలోచిస్తారు కానీ, జ్ఞానులవలె దేవునికి నేను ఏమి ఇవ్వాలని ఆలోచించరు. దేవుడు ఇప్పటికే మనకు చాలా (క్రీస్తును) ఇచ్చాడు కనుక దేవునికి మనం ఏమి ఇవ్వాలని ఆలోచిద్దాం.

మీ అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు.

**స్తుతించండి**

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిన దానిని బట్టి
2. స్టడీ సెంటర్లో 2 క్రొత్త వాటర్ ట్యాంకులను నెలకొల్పిన దానిని బట్టి
3. స్టాఫ్ కాన్ఫరెన్స్ చక్కగా జరిగిన దానిని బట్టి
4. గత మూడు మాసములుగా ఉన్న లోటు తీర్చబడిన దానిని బట్టి

**ప్రార్థించండి**

1. స్టడీ సెంటర్ ఇంటర్నల్ రోడ్స్, మిగిలిన పనులు పూర్తికావడానికి
2. మహేశ్వరం ప్రాపర్టీ పనులకు అవసరమైన 5 లక్షల కొరకు
3. డిసెంబర్ మాసంలో స్టాఫ్‌కు ఇచ్చే క్రిస్మస్ గిఫ్ట్ కొరకు
4. డిసెంబర్ మాసంలో 20వ తేదీ కల్లా అన్ని ఇజియఫ్‌లు కాంట్రిబ్యూషన్ పంపులాగున

**ప్రశ్న:** యుఇయస్ఐ-టియస్ కోశాధికారి రిపోర్ట్‌లో లోటు చూసినప్పుడు ఎలా స్పందించాలి?
**జవాబు:** ఇజియఫ్ లోకల్ అకౌంట్‌ను **'జీరో'** చేసి రాష్ట్ర లోటు తీరునట్లు పంపగలరు. పెరిగిన రాష్ట్ర బడ్జెట్‌కు అనుగుణంగా ఇజియఫ్ కాంట్రిబ్యూషన్ పెంచగలరు.

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు

సురేష్ అర్జా

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 8.7 Lacs. | | | |
|---|---|---|---|
| Nov-21 | | | |
| **Receipt** | **Rs.** | **Payments** | **Rs.** |
| General Contribution | 6,45,872 | Field Staff Salaries | 4,79,703 |
| Staff Support | 75,200 | Office Staff Salaries | 1,23,085 |
| | | Repairs & Maintenance | 27,597 |
| | | UESI | 25,000 |
| | | NEGF | 3,000 |
| | | Bihar State Support | 16,000 |
| | | Gratuity Fund | 15,100 |
| | | Tr. To previous deficit | 31,587 |
| **Total** | **7,21,072** | **Total** | **7,21,072** |
| | | | |
| **Income** | **Rs** | **Expenditure** | **Rs** |
| Current month Surplus | 31,587 | Previous months deficit | 70,543 |
| Current month Receipts | 40,000 | Current Surplus | 1,044.00 |
| **Total** | **71,587** | **Total** | **71,587** |
| | | | |
| **OTHER FUNDS** | | | |
| **Income** | **Rs.** | **Expenditure** | **Rs.** |
| UESI (Support from EGF's) | 2,14,940 | UESI | 2,14,940 |

# The meaning of Christmas

Far away in Bethlehem, a Baby Boy was born;
Born with neither riches nor with fame,
Yet Wise Men came from all around to bring to Him their gifts,
And peace was felt by all who heard His name.

Angels watched Him as He slept, and gently rocked His bed;
Their voices singing softly in His ear;
His Mother and His Father both gave thanks to God above
For the greatest gift of all, their Son, so dear

They knew His life upon this earth would not be filled with wealth,
They also knew He would encounter strife;
But most of all, they knew that He would be a loving Child,
And teach the love of God throughout His life.

At Christmas, as we celebrate this Birth of Jesus Christ,
Let's keep in mind the truth of Christmas Day;
For it's not the Christmas wrappings, nor the gifts that lie within,
But our gift of love to others in every way…

Taken from https://christmas.365greetings.com/christmas-poems/short-christmas-poems.html

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI-TS Publication Trust,
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.
(For Private Circulation Only)